తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 37
పేజీలు : 8
వెల : 4
మల్కాజిగిరి
శుక్రవారం, 18-08-2023

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్‌లో
నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు.. కథనాలు...
ఎలాంటి ఆంక్షలు లేకుండా రాయాలనుకుంటున్నారా?
మీ కలాలకు పదును పెట్టండి....
విలేకర్లు కావలెను
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com
9391 544 889 call me

## సాగు నీటి కోసం రైతుల ఆందోళన



**నల్గొండ, ఆగస్టు 17, (న్యూస్ పల్స్)**

రాష్ట్రంలో గోదావరి గలగల పాడుతుంటే కృష్ణమ్మ మాత్రం వెలవెలబోతోంది. తెలుగు రాష్ట్రాలను సస్యశ్యామలం చేసిన ఆధునిక దేవాలయం నాగార్జున సాగర్‌లో జలాలు అడుగంటిపోతున్నాయి. ఈ ఏడాది వానకాలం మొదలై రెండు నెలలైనా నాగార్జున సాగర్ రిజర్వాయర్ కు పూర్తిస్థాయిలో కృష్ణమ్మ చేరలేదు. దీంతో నాగార్జున సాగర్ ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. సాగర్‌లో నీటి నిల్వలు అడుగంటు తుండడంతో ఆయకట్టులో సాగు ప్రశ్నార్థకంగా మారింది. దీంతో సాగర్ ఆయకట్టు సాగుపై నీలినీడలు అలుముకున్నాయి. తొమ్మిదేళ్ళ తర్వాత నాగార్జున సాగర్ ఆయకట్టుకు నీటి గండం ఏర్పడింది.ఎగువ కృష్ణాపరివాక ప్రాంతంలో ఇటీవల కురిసిన వర్షాలకు కృష్ణా బేసిన్ లోని ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల ప్రాజెక్టులు మాత్రం జల కళను సంతరించుకున్నాయి. కానీ సాగర్, శ్రీశైలం ప్రాజెక్టులు

మిగతా 2 లో



## అన్న ఒక పార్టీ తమ్ముడొక పార్టీ

తెలంగాణలో ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఎన్నికల వేళ కొందరు నేతలకు ఇంటిపోరు తప్పడం లేదు. కొన్నిచోట్ల రాజకీయాలు అన్నదమ్ములను విడగొడుతుంటే.. మరికొన్ని చోట్ల పొలిటికల్ బ్రదర్స్ విడిపడి తెలివిగా పనిచేసుకుంటున్నారు. తెలంగాణలోని చాలా జిల్లాల్లో అన్నలు ఒక పార్టీలో ఉంటే.. తమ్ముళ్లంతా ఉనికి కోసం మరో పార్టీలో పోరాడుతున్నారు. వాళ్లు సొంత అన్నదమ్ముళ్లే.. రాజకీయాల్లో మాత్రం ఎవరిదారి వారిదే. అన్న ఒక పార్టీ కండువా కప్పుకుంటే.. తమ్ముడు మరో పార్టీకి జై అంటున్నారు.. కాన్సెప్ట్ ఏదైనా.. వాళ్ల టార్గెట్ మాత్రం ఇంట్లో పవర్ ఉండాల్సిందేనా.. పరస్పరం ప్రత్యర్థి పార్టీల్లో ఉన్న ఆ అన్నదమ్ముళ్లు ఎన్నికల్లో నేరుగా తలబడతారా? ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటారా? తెలంగాణలో నడుస్తున్న ఇంట్రస్టింగ్ పొలిటికల్ ఇష్యూస్ మీకోసం..

2 లో



## ఆయుష్మాన్ భారత్ లో అవకతవకలు

**తిరువనంతపురం, ఆగస్టు 17 :**

ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ పథకంలో భారీ అవకతవకలు జరిగాయి. కాగ్ విడుదల చేసిన నివేదిక ఇప్పుడు షాకింగ్ కు గురి చేస్తోంది. ఆయుష్మాన్ భారత్ స్కీమ్ కి సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా మరో షాకింగ్ రిపోర్ట్ వచ్చింది. ఇందులో ఇప్పటికే మరణించిన 3,446 మంది రోగుల చికిత్స కోసం మొత్తం రూ.6.97 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. ఈ రోగులందరూ చనిపోయినట్లు డేటాబేస్‌లో చూపినట్లు వెల్లడించింది. ఆయుష్మాన్ భారత్ పథకానికి సంబంధించి ఇలాంటి నివేదిక రావడం ఇదే మొదటిసారి కాదు.. ఇంతకు ముందు కూడా ఒకే మొబైల్ నంబర్‌లో 7.5 లక్షల మందికి పైగా రిజిస్టర్ అయ్యారని, ఆ నంబర్ కూడా చెల్లదని కాగ్ నివేదిక పేర్కొంది. ఆయుష్మాన్ భారత్‌ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన 2018 సంవత్సరంలో ప్రారంభించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రారంభించిన పేదలకు ఉచితంగా వైద్యం అందించడమే దీని ఉద్దేశం. అయితే రోగులు చనిపోయినా కూడా ఆస్పత్రిలో చికిత్స

మిగతా 2 లో



## సిటీలో స్టీల్ బ్రిడ్జి

### ట్రాఫిక్ కు చెక్... 19న ప్రారంభం

**హైదరాబాద్, ఆగస్టు 17, (న్యూస్ పల్స్)**

నిత్యం రద్దీతో పెరుగుతున్న ట్రాఫిక్ కష్టాలను తగ్గించేందుకు ఫ్లై ఓవర్ల నిర్మాణాలతో ట్రాఫిక్ కష్టాలను తగ్గించే ప్రయత్నం చేస్తోంది ప్రభుత్వం. SRDP కింద నగరంలో సిగ్నల్ ఫ్రీ సిటీ లక్ష్యంగా చేపట్టిన 32 ఫ్లై ఓవర్లు అందుబాటులోకి రాగా.. నగర కిర్తీ కిరిటంలో మరో కలికితురాయి లాంటి స్పెషల్ ఫ్లై ఓవర్ రెడీ అయింది. స్ట్రాటజిక్ రోడ్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం కింద 30 వేల కోట్ల రూపాయలతో పలు పై వంతెనలు, అండర్ పాస్ లు నిర్మించింది. ఇప్పటివరకు 32 ప్రాజెక్టులు అందుబాటులోకి రాగా.. 33వ ప్రాజెక్టుగా ఇందిరా పార్క్ నుంచి వీఎస్టీ వరకు నిర్మించిన స్టీల్ బ్రిడ్జి నగరవాసులకు అందుబాటులోకి వస్తోందిలోయర్ ట్యాంక్ బండ్ నుంచి వీఎస్టీ వరకు 2.6 కిలోమీటర్ల దూరంలో 5 జంక్షన్లతో ఎవరైన ఆర్టీసీ క్రాస్ రోడ్డు దాటి విద్యానగర్ వైపు వెళ్లాలంటే అరగంట టైం పడుతుంది. ఆ దూరాన్ని మరింత చేరువచేసేలా జంక్షన్లు

మిగతా 2 లో



## స్వాతంత్ర్య దినోత్సవం రోజు పోలీసుల నిర్వాకం

### మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులు

**హైదరాబాద్**

నడుచుకుంటూ వస్తున్న మహిళపై పోలీసు వాహనంలో ఎక్కించుకొని మరి ఎల్బీ నగర్ పోలీసులు ప్రతాపం చూపించారు. రాత్రంతా పోలీస్ స్టేషన్లో ఉంచుకొని చిత్రహింసలు గురిచేసి ఉదయం పంపించారు. ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో ఘటన చోటు చేసుకుంది. మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నీ నంది హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 4 లో ఉంటున్న వర్త్యలక్ష్మితన కూతురు పెళ్లి కోసం ఎల్బీనగర్ నుంచి సరూర్నగర్ రోడ్డు వైపు లోని బంధువుల ఇంటికి డబ్బులు తీసుకురావడానికి వెళ్ళింది. ఆగస్టు 15 మంగళవారం రాత్రి తిరిగి ఎల్బీనగర్ వస్తుండగా ఎల్బీనగర్ సర్కిల్లో పోలీసులు తమ వాహనంలో ఎక్కించుకొని పోలీస్ స్టేషన్ తరలించి ఆమెను చిత్రహింసలు కి గురిచేసి రాత్రంతా పోలీస్ స్టేషన్లో ఉంచి థర్డ్ డిగ్రీ ప్రయోగించారు. ఆమె ఎదురు తిరిగితే నీ సంగతి తెలుసు అంటూ నానా ఇబ్బందులు గురిచేసి రాత్రంతా వదలకుండా ఉన్నారని అన్నారు... ఉదయం ఏడు గంటలకు వేరే ఆఫీసర్ వచ్చి ఇంటికి పంపించాడని వాపోయింది.

## మంత్రి మల్లారెడ్డి నుండి ప్రాణహాని ఉంది

- 30 కోట్ల భూమిని కాజేసేందుకు మంత్రి కుట్ర
- మంత్రి మల్లారెడ్డి, ఆయన బామ్మర్ది శ్రీనివాస్ రెడ్డి దౌర్జన్యం
- న్యాయం చేయాలి
- మర్రి వెంకట్ రెడ్డి, దయాసాగర్ రెడ్డి



**హైదరాబాద్**

మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి లోని మంత్రి మల్లారెడ్డి కాలేజ్ ఎదురుగా ఉన్న 4.5 ఎకరాల భూమి సుంకరి కుటుంబం నుండి మేము కొన్నాం. సుంకరి కుటుంబానికి చెందిన 8 ఎకరాల భూమిలో మేం 4.5 ఎకరాలు కొన్నాం. మంత్రి మల్లారెడ్డి తన భార్య కల్పన పెరు మీద 8 ఎకరాల్లో 2 ఎకరాలు కొన్నారు. అయితే మొత్తం భూమి కాజేసేందుకు.. మంత్రి కుట్ర చేస్తున్నారని మర్రి వెంకట్ రెడ్డి, దయాసాగర్ రెడ్డి లు ఆరోపించారు. గురువారం నాడు ఇద్దరూ మీడియాతో మాట్లాడారు. భూమి వద్దకు వెళ్లిన మా పై మంత్రి, ఆయన అనుచరులు దాడి చేశారు. మంత్రి బామర్ది శ్రీనివాస్ రెడ్డి గన్ తో షూట్ చేస్తామంటూ.. బెదిరింపులు చేస్తున్నారు. భూమిని వదిలి వెళ్లాలని ఆదేశాలు ఇస్తున్నారు. పోలీసులకు పిర్యాదు చేసినా.. రాజకీయ ఒత్తిడి ఉందంటూ పట్టించుకోవడం లేదు. భూ రికార్డుల నుండి మా పేరు తొలగించి.. అక్రమంగా మంత్రి వారి పేరు పై మార్చుకున్నారు. మా భూమి మాకు ఇప్పించాలని ప్రభుత్వం కు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. మంత్రి మల్లారెడ్డి నుండి మాకు ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించి న్యాయం చేయాలంటూ.. సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేసారు. మంత్రి మల్లారెడ్డి చాలా మంది రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

GOUD OFFICIALS & PROFESSIONALS ASSOCIATION (GOPA)
(Regd. No. 625/1975)
STATE COMMITTEE
గౌడజాతి కీర్తి కిరీటం, తెలంగాణ శౌర్య ప్రతీక, బహుజన చక్రవర్తి
సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్
373వ జయంతోత్సవ శుభాకాంక్షలు
తెలంగాణ ప్రభుత్వం ఆగస్టు 18న
సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్
జయంతి వేడుకలను అన్ని జిల్లాల్లో
అధికారికంగా జరుపుతున్న నేపథ్యంలో
గౌడ బంధువులంతా తమ తమ ప్రాంతాల్లో
జరిగే పాపన్న జయంతి వేడుకల్లో
పాల్గొని జయంప్రదం చేయాల్సిందిగా
కోరుతున్నాము


Maddela Ramesh Babu Goud
State President, GOPA
Dr. Bandi Sayanna Goud
State Gen. Secretary, GOPA
Mogili Raghunath Goud
State Treasurer, GOPA
and State GOPA Committee Members
Join "GOPA" - Strengthen Goud Professional Fraternity

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## సిటీలో స్టీల్ బ్రిడ్జి

జామ్ కాకుండా వాటిపై నుంచి దక్షిణ భారతంలోనే అతిపొడవైన 2.6 కిలోమీటర్ల స్టీల్ బ్రిడ్జిని ప్రభుత్వం నిర్మించింది. నిత్యం రద్దీ ఉండే ఇందిరాపార్కు, ఎన్టీఆర్ స్టేడియం, అశోక్ నగర్, మూవీ థియోటర్ల జంక్షన్ ఆర్టీసీ క్రాస్ రోడ్, బస్ భవన్, వీఎస్టీ వరకు ఈ స్టీల్ వంతెనతో ట్రాఫిక్ సమస్య తీరనుందిఇరుకైన ఈ రోడ్డుమార్గంలో కాంక్రీట్ ఫ్లై ఓవర్ కంటే స్టీల్ బ్రిడ్జి నిర్మాణం మేలని ఇంజనీర్లు నిర్ణయం తీసుకున్నారు. 2020 జులై 10న శంకుస్థాపన జరిగినా 2021 జనవరిలో పనులు ప్రారంభమయ్యాయి. రెండున్నరేళ్లలో పూర్తైన స్టీల్ బ్రిడ్జి 4 లైన్ల రోడ్ తో ఏర్పాటు చేశారు. 450 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 12,500 మెట్రిక్ టన్నుల ఇనుముతో దీన్ని నిర్మించారు. సన్నటి ఐరన్ పిల్లరు 81 ఉంటే 426 దూలాలు నిర్మించినట్లు ఇంజనీర్లు తెలిపారు. నగరంలో మరో మైలురాయిగా నిలిచే ఫ్లై ఓవర్ తమ నియోజకవర్గంలో రావడంపై స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, బిఆర్ఎస్ యువజన నాయకులు ముఠా జైసింహా సంతోషం వ్యక్తం చేశారు. సాధారణంగా తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీద నుంచి వచ్చే వాహనాలు ఓయూ, నల్లకుంట వైపు వెళ్లాలంటే 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. వాహనాల డెన్సిటీ ఎక్కువ ఉండటంతో పాటు జంక్షన్లు ఎక్కువగా ఉండటంతో ట్రాఫిక్ టెన్షన్ షరామాములే ఇక్కడ. ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో 2.6 కిలోమీటర్ల దూరమైన లోయర్ ట్యాంక్ నుంచి వీఎస్టీ వరకు 5 నిమిషాల్లో వెళ్లొచ్చు. దీనిపై వాహనాదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నగరంలో పలు చోట్ల ఫ్లై ఓవర్ల పై నుంచి మెట్రో లైన్ ఉంది. కానీ ఇక్కడ మెట్రో రైలు పై నుంచి ఈ బ్రిడ్జి నిర్మించారు. మెట్రో లైన్ పై నుంచి వెళుతున్న తొలి ఫ్లైఓవర్ గా ఈ వంతెన ప్రత్యేకత దక్కించుకుంది. కాంక్రీట్ ఫ్లైఓవర్లతో పోలిస్తే స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి ఖర్చు ఎక్కువైే తక్కువ టైంలో పూర్తి చేయొచ్చు. 2020 జులై 10న ఈ ఫ్లైఓర్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. 2021 జనవరిలో పనులు ప్రారంభమయ్యాయి. కేవలం రెండున్నర ఏళ్లలో 4 లైన్ల రోడ్‌తో స్టీల్ బ్రిడ్జి నిర్మించారు. రూ.450 కోట్ల అంచనా వ్యయం కాగా 12,500 మెట్రిక్ టన్నుల ఇనుమును ఉపయోగించారు. సన్నటి ఐరన్ పిల్లర్లు 81, 426 దూలాలు నిర్మించారు. తెలుగుతల్లి ఫ్లై ఓవర్ మీద నుంచి వచ్చే వాహనాలు ఓయూ, నల్లకుంట వైపు వెళ్లాలంటే 30 నుంచి 40 నిమిషాల సమయం పడుతుంది. ఈ స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో 2.6 కిలోమీటర్ల దూరమైన లోయర్ ట్యాంక్ నుంచి వీఎస్టీ వరకు 5 నిమిషాల్లో వెళ్లొచ్చు. నగరంలో పలు చోట్ల ఫ్లై ఓవర్ల పై నుంచి మెట్రో లైన్ ఉంటుంది. ఇక్కడ మెట్రో లైన్ పైనుంచి వెళ్లేలా ఈ బ్రిడ్జి నిర్మించారు. సిటీలో మెట్రో లైన్‌పై నుంచి వెళ్తున్న తొలి ఫ్లైఓవర్ గా ఈ వంతెన ప్రత్యేకత దక్కించుకుంది. కాంక్రీట్ ఫ్లైఓవర్లతో పోలిస్తే స్టీల్ బ్రిడ్జి నిర్మాణానికి ఖర్చు ఎక్కువైే, తక్కువ టైంలో నిర్మాణాలను పూర్తి చేయొచ్చు. వందేళ్లకు పైగా మన్నిక ఉంటుందట. ఆగస్టు 19న ఈ ఇందిరా పార్క్ టూ వీఎస్టీ స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు. నగరంలో మరో మైలురాయిగా నిలిచే ఫ్లై ఓవర్ తమ నియోజకవర్గంలో రావడంపై స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. మన్నిక కూడా దాదాపు వందేళ్ల పై మాటే అంటున్నారు ఇంజనీర్లు. ఆగస్టు 19 న ఈ ఇందిరా పార్క్ టూ వీఎస్టీ స్టీల్ బ్రిడ్జిని మంత్రి కేటీఆర్ చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు తెలిపారు.

## సాగు నీటి కోసం రైతుల ఆందోళన

వెలవెలబోతున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు నీటి మట్టం 885 అడుగులు (215.8070 టీఎంసీలు), ప్రస్తుతం 863.40 అడుగులు (116.92టీఎంసీలు)గా మాత్రమే ఉంది. కొద్ది రోజుల క్రితం శ్రీశైలం ప్రాజెక్ట్ నీటిమట్టం 808 అడుగులు ఉండగా, శ్రీశైలానికి ఎగువ వరద రావడంతో 55.4 అడుగుల మేర నీటిమట్టం పెరిగింది. శ్రీశైలం నుంచి వరద నీరు లేక నాగార్జున సాగర్ లో నీటి మట్టం క్రమంగా డెడ్ స్టోరేజీకి చేరుకుంటోంది. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు (312.5050టీఎంసీలు), ప్రస్తుతం 518.10 అడుగులుగా (147.8335టీఎంసీలు) ఉంది. సాగర్ ప్రాజెక్ట్ కనిష్ఠ నీటిమట్టం 510 అడుగులు డెడ్ స్టోరేజ్ మట్టానికి 8అడుగుల దూరంలో ఉంది. వారం రోజులుగా శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తితో రోజూ 20వేల క్యూసెక్కుల నీరు సాగర్‌కు విడుదల చేశారు. దీంతో ప 519. అడుగులకు చేరింది. గత ఏడాది ఇదే రోజున సాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి 3,83,000 క్యూసెక్కుల వరద వచ్చి చేరగా, సాగర్ నీటిమట్టం 586.60 అడుగులు (300 టీఎంసీలు)గా ఉంది. ఈ ఏడాది కంటే గతేడాది నాగార్జున సాగర్ నీటిమట్టం 67.50 అడుగుల (148.3325 టీఎంసీల) నీటి నిల్వ అధికంగా ఉంది. కృష్ణ పరివాహక ప్రాంతంలో సాధారణంగా జూలై నుంచి అక్టోబర్ వరకు నీటి ప్రవాహం కొనసాగుతోంది. నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో ప్రస్తుత నీటి నిల్వలను పరిశీలిస్తే వానాకాలం పంటకు నీళ్లు ఇచ్చే పరిస్థితులు కనిపించట్లేదు. కుడి, ఎడమ కాలువలు వానకాలం పంటకు 264 టీఎంసీల నీళ్లు అవసరం. ఆయకట్టుకు నీటిని విడుదల చేయాలంటే వంద టీఎంసీల నీరు సాగర్ రిజర్వాయర్ లోకి చేరాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఆగస్టు మూడో వారంలో వచ్చే వరదపైనే ఆయకట్టుకు నీటి విడుదల ఆధారపడి ఉందని అధికారులు చెబుతున్నారు. గతంలో తుఫాన్ ప్రభావంతో లేటైనా అక్టోబర్ లో నీటి విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కింద తెలుగు రాష్ట్రాల్లో కుడి, ఎడమ కాలువలు కింద 22 లక్షల ఎకరాలు సాగవుతుంది. నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో ఐదేళ్లుగా వానాకాలం పంటలకు ఎక్కువ శాతం ఆగస్టు నెలలోనే సాగునీటిని విడుదల చేశారు. గత ఏడాది జూలై 28వ తేదీన కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేశారు. గత ఏడాది ఆగస్టు 11వ తేదీన 26 సాగర్ క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు.

**ఐదేళ్లుగా సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల ఇలా..**

| సంవత్సరం | సాగర్ నీటి విడుదల తేదీ నాటి నీటి మట్టం |
|---|---|
| **201819** | **24082018 562 అడుగులు (238.47టీఎంసీలు)** |
| **201920** | **12082019 556 అడుగులు (223.19టీఎంసీలు)** |
| **202021** | **08082020 587 అడుగులు (305.62టీఎంసీలు)** |
| **202122** | **02082021 587 అడుగులు (305.62 టీఎంసీలు)** |
| **202223** | **29072022 552 అడుగులు (215.98 టీఎంసీలు)** |

నాగార్జున సాగర్ రిజర్వాయర్ నీరు లేకపోవడంతో ఆయకట్టు సాగు ప్రశ్నార్థకంగా మారింది. ఈ ఏడాది సాగర్‌కు నీటి జాడ లేకపోవడంతో ఆయకట్టు రైతులు దుక్కులు దున్ని, మెట్ట నార్లు పోసుకోని ఎదురు చూస్తున్నారు. సాగునీరు లేక ఆయకట్టు భూములన్నీ బీళ్ళుగా మారాయి. నీటిని విడుదల చేస్తారన్న నమ్మకంతో ముందస్తుగా వరి నారు పోసి, రెండెకరాలు దుక్కి దున్నడానికి, దమ్ము చేయడానికి పెట్టుబడులతో కలిపి రూ.20వేల వరకు ఖర్చు చేశామని రైతులు చెబుతున్నారు.

## ఆయుష్మాన్ భారత్ లో

పొందుతున్నట్లు ఈ పథకం కింద డబ్బులు పొందడం గమనార్హం. డేటాబేస్ నుంచి వెల్లడి కాగ్ ఆయుష్మాన్ భారత్ యోజన డేటాబేస్ ఆడిట్ ప్రారంభించినప్పుడు అటువంటి అవకతవకలు గుర్తించారు. పథకం లావాదేవీ నిర్వహణ వ్యవస్థలో ఇప్పటికే చనిపోయినట్లు ప్రకటించబడిన రోగుల చికిత్స నిరంతరం కొనసాగుతుందని, డబ్బు వారి చికిత్స కోసం ఖర్చు చేయడం లేదు. అంటే, వేలాది మంది రోగులకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద చికిత్స అందిస్తున్నట్లు చూపించారు. దేశవ్యాప్తంగా వివిధ ఆసుపత్రుల్లో మొత్తం 3,446 మంది రోగులు ఉండగా, వీరి చికిత్స కోసం రూ.6.97 కోట్లు ఆసుపత్రులకు చెల్లించారు. కేరళలో అటువంటి రోగుల గరిష్ట సంఖ్య ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నివేదిక ప్రకారం.. కేరళలో అటువంటి రోగులు అత్యధిక సంఖ్యలో ఉన్నారు. చనిపోయినట్లు ప్రకటించినప్పటికీ చికిత్స పొందుతున్న మొత్తం 966 మంది రోగులు ఇక్కడ ఉన్నారు. వీరి చికిత్స నిమిత్తం రూ.2,60,09,723 ఆసుపత్రులకు చెల్లించారు. దీని తరువాత అటువంటి రోగులు మధ్యప్రదేశ్‌లో 403, ఛత్తీస్‌గఢ్‌లో 365 మంది గుర్తించారు. వీరి చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చయ్యాయి. ప్రస్తుతం, పథకం కింద రూపొందించిన మార్గదర్శకాల ప్రకారం.. ఆసుపత్రిలో చేరడం, డిశ్చార్జ్ మధ్య రోగి మరణిస్తే, ఆడిట్ తర్వాత ఆసుపత్రికి చెల్లించబడుతుంది.2020 లో అటువంటి లోపాల గురించి నేషనల్ హెల్త్ అథారిటీ (NHA)కి సమాచారం అందించబడింది అని CAG నివేదికలో కూడా తెలిపింది. కొన్ని నెలల తర్వాత వారి తరపున వ్యవస్థను రూపొందించాలని, సరిదిద్దినట్లు తెలిపారు. ఇచ్చిన తర్వాత చనిపోయినట్లు చూపబడిన వ్యక్తి చికిత్స కోసం నిధులు విడుదల చేయరు. అయితే, పథకం అనేక మంది లబ్ధిదారులు చికిత్స సమయంలో చనిపోయినట్లు చూపించారు.. సిస్టమ్‌లోని లోపాలు తొలగించబడలేదని ఇది చూపిస్తుంది.

# అన్నలు ఒక పార్టీ.. తమ్ముడొక పార్టీ

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 17 :**

తెలంగాణలో ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఎన్నికల వేళ కొందరు నేతలకు ఇంటిపోరు తప్పడం లేదు. కొన్ని చోట్ల రాజకీయాలు అన్నదమ్ములను విడగొడుతుంటే.. మరికొన్ని చోట్ల పొలిటికల్ బ్రదర్స్ విడిపడి తెలివిగా పనిచేసుకుంటున్నారు. తెలంగాణలోని చాలా జిల్లాల్లో అన్నలు ఒక పార్టీలో ఉంటే.. తమ్ముళ్లంతా ఉనికి కోసం మరో పార్టీలో పోరాడుతున్నారు. వాళ్లు సొంత అన్నదమ్ముళ్లే.. రాజకీయాల్లో మాత్రం ఎవరిదారి వారిదే. అన్న ఒక పార్టీ కండువా కప్పుకుంటే.. తమ్ముడు మరో పార్టీకి జై అంటున్నారు.. కాన్సెప్ట్ ఏదైనా.. వాళ్ల టార్గెట్ మాత్రం ఇంట్లో పవర్ ఉండాల్సిందేనా.. పరస్పరం ప్రత్యర్థి పార్టీల్లో ఉన్న ఆ అన్నదమ్ముళ్లు ఎన్నికల్లో నేరుగా తలబడతారా? ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటారా? తెలంగాణలో నడుస్తున్న ఇంట్రస్టింగ్ పొలిటికల్ ఇష్యూస్ మీకోసం.. తెలంగాణలో ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఎన్నికల వేళ కొందరు నేతలకు ఇంటిపోరు తప్పడం లేదు. కొన్ని చోట్ల రాజకీయాలు అన్నదమ్ములను విడగొడుతుంటే.. మరికొన్ని చోట్ల పొలిటికల్ బ్రదర్స్ విడిపడి తెలివిగా పనిచేసుకుంటున్నారు. తెలంగాణలోని చాలా జిల్లాల్లో అన్నలు ఒక పార్టీలో ఉంటే.. తమ్ముళ్లంతా ఉనికి కోసం మరో పార్టీలో పోరాడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో కీలకంగా ఉన్న కోమటిరెడ్డి బ్రదర్స్ పాలిటిక్స్ అంతుచిక్కడం లేదు. భువనగిరి ఎంపీగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో స్టార్ క్యాంపెనర్ గా కొనసాగుతున్నారు. ఆయన సోదరుడు మునుగోడు మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈ




ఇద్దరు వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తారనేది ఇంట్రెస్టింగ్ గా మారింది. మునుగోడు నుంచి బీజేపీ అభ్యర్థిగా రాజగోపాల్ రెడ్డి పోటీ చేయడం దాదాపు కన్ఫర్మ్ కావడంతో.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ నుంచి పోటీ చేస్తారా? ఇంకా వేరే ఏదైనా ఆప్షన్ తీసుకుంటారా? అనేది చూడాలి. అన్న కాంగ్రెస్ లో.. తమ్ముడు బీజేపీలో కొనసాగడంతో నల్లగొండ పాలిటిక్స్‌లో ఎవరిది పై చేయి అన్నది ఆసక్తిరేపుతోంది.గడ్డం బ్రదర్స్‌ది అదే పరిస్థితి. గడ్డం వినోద్, గడ్డం వివేక్ ఇద్దరు సోదరులు పాలిటిక్స్‌లో ఉన్నారు. 2004 వైఎస్ఆర్ హాయంలో చెన్నూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచి కార్మికమంత్రిగా గడ్డం వినోద్ పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ నుంచి బెల్లంపల్లి అసెంబ్లీకి పోటీ చేసి పరాజయం పొందారు. పెద్దపల్లి మాజీ ఎంపీ గడ్డం వివేక్ అటు కాంగ్రెస్.. ఇటు బీఆర్ఎస్‌లో పనిచేసి.. చివరకు కాషాయ పార్టీ గూటికి చేరుకున్నారు. అన్న వినోద్ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి బెల్లంపల్లి అసెంబ్లీకి పోటీచేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నారు. తమ్ముడు వివేక్ మాత్రం ఎక్కడ నుంచి పోటీ చేయాలనేదానిపై తటపటాయిస్తున్నారు. బీఆర్ఎస్ నేత, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌కు బ్రదర్ పోటు తప్పడం లేదు. ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీలో ఎర్రబెల్లి దయాకర్ రావు కీలకంగా వ్యహరిస్తున్నారు. ఆయన సోదరుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు.. ఇటీవల బీజేపీలో చేరారు. అన్న ఎర్రబెల్లి యాదకర్ రావు నీడలో కాకుండా.. సొంతంగా తన మార్క్ రాజకీయాలు ఉండాలని ప్రదీప్ రావు భావిస్తున్నారు. వరంగల్ ఈస్ట్ ఆర్ వెస్ట్ ఏదో నియోజకవర్గంలో పోటీచేసి తన ఉనికి చాటుకోవాలని ప్లాన్ చేసుకుంటున్నారు.నిజామాబాద్ జిల్లాలో ధర్మపురి శ్రీనివాస్ తనయులిద్దరు చేరోపార్టీలో కొనసాగుతున్నారు. ధర్మపురి సంజయ్ కాంగ్రెస్ పార్టీలో ఉండగా.. ధర్మపురి అరవింద్ బీజేపీ ఎంపీగా ఉన్నారు. ఒకరంటే ఒకరికి గిట్టని ధర్మపురి బ్రదర్స్.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. వారిద్దరు ఎక్కడి నుంచి పోటీ చేస్తారనే దానిపై క్లారిటీ లేదు. ఇక ఉమ్మడి పాలమూరు జిల్లా రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్న మాజీ మంత్రి డీకే అరుణ.. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. ఆమె సోదరుడు చిట్టెపు రామ్మోహన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో మక్తల్ ఎమ్మెల్యేగా ఉన్నారు. అక్కాతమ్ముళ్లిద్దరి మధ్యవిబేధాలు తీవ్రస్థాయిలో ఉన్న నేపథ్యంలో డీకే అరుణ.. తన తమ్ముడిపై తానే నిలబడతారా? పార్టీ సూచించిన అభ్యర్థిని గెలిపించుకుంటారా? అన్నది ఆసక్తికరంగా మారింది.ఇక ఖమ్మం జిల్లాలో సొంత అన్నదమ్ములు కాకపోయినప్పటికీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొంగులేటి సుధాకర్ రెడ్డి ఇద్దరు కూడా అన్నదమ్ములే. సుధాకర్ రెడ్డి బిజెపిలో చాలా కీలకమైన పొజిషన్లో ఉండడం శ్రీనివాస్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీని ఎంచుకోవడంతో ఇప్పుడు అక్కడ కూడా ఇద్దరు అన్నదమ్ములు రెండు పార్టీలకు వెళ్ళిపోవాల్సి వచ్చింది. రాజకీయాల్లో అధికార సంబంధాలకే ప్రాధాన్యతనిస్తారా? రక్త సంబంధాలు చోడ్ దే అంటారా? ప్రత్యర్థి పార్టీల్లో ఉన్న అన్నదమ్ముళ్ల రాజకీయాలు ఎలా ఉంటాయో అన్నది వచ్చే ఎన్నికల్లో చూడాలి

# రియల్ పుష్ప సీన్..

**పుష్పా సినిమాను పూర్తిగా మరిపించే రియల్ సీన్.. ఫైనాన్స్ వ్యాపారులను బురిడీ కొట్టించి అటవీశాఖ అధికారులు, పోలీసులను షాక్ కు గురిచేసిన స్మగ్లర్లు.. ట్విన్స్ వాహనాలు... నెంబర్ ప్లేట్ తో సహా వెహికిల్ లోని ప్రతీ పార్ట్ సేమ్ టూ సేమ్.. మనుషుల్లో ట్విన్స్ ని చూస్తుంటాం.. కవలలంటే ఒకే పోలికతో, ఒకే రంగురూపుతో ఉండటం కామన్... కానీ కవల వాహనాలను ఎక్కడైనా చూశారా..? అసలు ఒకే నెంబర్ తో.. అచ్చు గుద్దినట్లు ఒకే మోడల్ తో వాహనం నడవడం సాధ్యమేనా..? అలాంటి సీన్ ఎక్కడైనా చూశారా..? పుష్ప సినిమాను మై మరిపించే రియల్ సీన్ ఇది...**



**జయభేరి, వరంగల్, ఆగస్టు 17**

మహబూబాబాద్ జిల్లాలో అటవీశాఖ అధికారులు, పోలీసులు అవాక్కైనా రియల్ సీన్ ఇది... ఫైనాన్స్ కంపెనీ అధికారులు నోరెళ్ళబెట్టిన హైటెక్ స్కామ్ ఇది ..కలప స్మగ్లర్లు అటవీశాఖ అధికారులకు ఊహించిన షాక్ ఇచ్చారు..TS26 TA 0748 నెంబర్ గల ఒక గూడ్స్ వాహనంలో టేకు కలప తరలిస్తుండగా వారం రోజుల క్రితం కొత్తగూడ అటవీశాఖ అధికారులు ఆ వాహనాన్ని సీజ్ చేశారు.. అందులో తరలిస్తున్న టేకు కలప విలువ రెండు లక్షల మేర ఉంటుందని అంచనా వేశారు..సోమవారం సాయంత్రం అదే ప్రాంతంలో అచ్చు గుద్దినట్లు అలాంటి ట్రాలీ వాహనమే మరొకటి కనిపించింది.. సీజ్ అయిన వాహనం ఎలా రోడ్డు పైకి వచ్చిందని షాకైన అటవీశాఖ అధికారులు ఆ వాహనాన్ని వెంబడించారు.. ఆ వాహనాన్ని చేజ్ చేసి పట్టుకున్న అటవీశాఖ అధికారులు అందులో కూడా టేకు కలపను చూసి షాక్ అయ్యారు...అటవీశాఖ అధికారులు సీజ్ చేసిన రెండో ట్రాలీ ఆటోను కూడా అదుపులోకి తీసుకొని కొత్తగూడ అటవీశాఖ రేంజ్ అధికారి కార్యాలయానికి తరలించారు.. అక్కడికి వెళ్లిన తర్వాత కవల పిల్లలను తలపించేలా కనిపించిన రెండు వాహనాలను చూసి అవాక్కయ్యారు..రెండు వాహనాల నెంబర్లు సేమ్ టూ సేమ్...TS 26TA 0748...రెండు వాహనాల ఓనర్ ఒక్కరే.. ఈ రెండు వాహనాలను అచ్చు గుద్దినట్లు మాడిఫై చేసి అటవీశాఖ అధికారులను, పోలీసులను రవాణాశాఖ అధికారులను, ఇటు ఫైనాన్స్ ఇచ్చిన సంస్థలను తన హైటెక్ బ్రెన్ తో బురిడి కొట్టించారు.

వాహనాలు సీజ్ చేసిన తర్వాత వాటిని మాడిఫై చేసిన తీరుచూసి అటవీశాఖ అధికారులు కంగుతున్నారు... కావాలంటే మీరు పరిశీలించండి ఈ కవల ట్రాలీ వాహనాల్లో తేడాలను.. వాహనాలకు ముందు ఏర్పాటు చేసిన బంపర్లలో రెండు సైడ్లు ఒకదానికి గ్రీన్ కలర్ ఫ్లవర్స్ మరో మరో వాహనానికి రెడ్ కలర్ ఫ్లవర్ వుంటుంది.. ఒక ట్రాలీ కి ముందు భాగంలో హెవీ సౌండ్ హారన్ కనిపిస్తుంది.. మరో వాహనానికి ఎలాంటివి ఏవీ లేవు...రెండు ట్రాలీలో కనిపిస్తున్న చిన్న చిన్న వాహనాలలో తేడాలు, కలర్ చేంజ్ ని కనిపెట్టి అటవీశాఖ అధికారులు ఈ వాహనాలను సీజ్ చేశారు.. అతి ముఖ్యంగా రెండు ట్రాలీ ఆటోలకు ఒకే నెంబర్ ప్లేట్ వాడుతున్నారు.. ఇందులో ఒకటి దొంగ వాహనం.. ఒకటి ఒరిజినల్ అని గుర్తించారు.. ఐతే దొంగిలించిన వాహనం ఎక్కడిది.? ఎక్కడినుండి తీసుకొచ్చి ఇక్కడ ఇలా ఒకే నెంబర్ తో సేమ్ టు సేమ్ డిజైన్ చేసి నడుపుతున్నారు.. దానిపైన విచారణ జరుపుతున్నారు.. ఈ రెండు వాహనాలేనా..?

ఇంకా ఇలాంటి డబల్ నెంబర్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడెక్కడ ఇలాంటి వాహనాలు నడుపుతున్నారని ఆరా తీస్తున్నారు .. ఈ వాహనాల్లో కలప తో, పాటు పిడిఎస్ రైస్ ఇతర స్మగ్లింగ్ గూడ్స్ రవాణా చేస్తున్నట్లుగా ఇప్పటికే గుర్తించారుపోలీసులు, రవాణా శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు కూడా విచారణ చేపట్టారు..ఆ దొంగలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను కూడా రంగంలో దింపారు.. ఇప్పటివరకు ఎన్ని వాహనాలు దొంగిలించారు..! అవి ఎక్కడెక్కడ నడుపుతున్నారు..టెక్నాలజీ ఇంత డెవలప్ అయినా.. స్మగ్లర్లు ఇలా హైటెక్ బ్రెయిన్ తో అధికారులను బురిడీ కొట్టించడం ఇప్పుడు హాట్ హాట్ చర్చగా మారింది.. ఒకే నెంబర్ ప్లేట్ తో ఒకే టైప్ వాహనాలు తయారుచేసి దర్జాగా నడపడం పట్ల రవాణాశాఖ అధికారులు, పోలీసుల నిఘా వైఫల్యాన్ని వేలెత్తి చూపించింది.. దీన్ని ఆధారంగా చేసుకుని పోలీసులు రవాణా శాఖ అధికారులు మరింత లోతుగా విచారణ జరిపితే మరిన్ని వాహనాలు దొరికే అవకాశం ఉంది.

# తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు
## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి.. తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా...** ఒకప్పటి ఉమ్మడి వరంగల్ జిల్లా.. ప్రస్తుతం జనగాం జిల్లాలో ఉన్న రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ సర్దార్ సర్వాయి పాపన్న సొంత గ్రామం. గౌడ కులంలో పుట్టిన పాపన్న చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయాడు. తల్లి సర్వమ్మే అన్నీ తానై అతడిని పెంచి పెద్దచేసింది. చిన్నతనం నుంచే జమీందార్లు, దొరల అరాచకాలను చూస్తూ పెరిగిన సర్వాయి పాపన్నలో సహజంగానే రాచరికపు వ్యవస్థపై వ్యతిరేకత కూడా పెరుగుతూ వచ్చింది. తల్లి కోరిక మేరకు గౌడ కుల వృత్తిని చేపట్టిన సర్వాయి పాపన్నకు.. దొరల చేతుల్లో, మొగల్ సామ్రాజ్య సైనికుల చేతిలో ఎదుర్కొన్న అవమానాలు వారిపై ఉన్న వ్యతిరేకభావాన్ని మరింత పెరిగేలా చేశాయి. తన స్నేహితులైన చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీర్ సాహేబ్‌లతో కలిసి తమ చుట్టూ జరుగుతున్న అన్యాయాలు, అరాచకాల గురించి వివరించి వారిలో చైతన్యం రగిల్చాడు. 17న శతాబ్దంలో.. అంటే.. అప్పటికి ఆంగ్లేయులు ఇంకా భారతదేశంపై కన్నేయడం కన్నా ముందు.. సామ్రాజ్యవాద కాంక్షతో దేశాన్ని.. మరీ ముఖ్యంగా తెలంగాణ ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న మొఘల్ పాలకుల అరాచకాలను, భూస్వాములు, దొరల గుత్తాధిపత్యాన్ని ఎదిరించి తానే సొంతంగా ఒక రాజ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఏకంగా గోల్కోండ కోటనే ఏలిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఎందరో మహనీయుల జీవితాలు మనకు ఆదర్శం.. వారి జీవిత చరిత్రలు ఇప్పటికీ పుటలు పుటలుగా చదువుతూనే ఉన్నారు.. కానీ ఆ చరిత్ర పుటల్లో కొందరి అమరవీరుల త్యాగాలకు సరైన స్థానం దక్కలేదు. అలాంటి వారిలో ఒకరు సర్దార్ సర్వాయి పాపన్న మొగల్ సామ్రాజ్యంలో ప్రభువుల అండదండలు చూసుకుని అరాచకా



లకు పాల్పడుతున్న జమీందార్లు, జాగీర్దార్ల పెత్తనానికి ఫుల్‌స్టాప్ పెట్టి.. అట్టడుగువర్గాల మనుగడ కోసం తనకు తెలియకుండానే కత్తి పట్టిన సర్దార్ సర్వాయి పాపన్న ఆ తర్వాత చరిత్రనే తిరగరాశాడు.

**సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న సామాన్యుడు**

రాజ వంశానికి చెందినవాడు కాదు..రాజుల అండదండలు లేవు..కానీ అతి సామాన్యుడైన సర్వాయి పాపన్న తనకంటూ ఓ సామ్రాజ్యాన్ని తయారు చేసుకున్నాడు. అంతకన్నా ముందుగా ప్రజలను దోచుకుతింటున్న పెత్తందార్ల పనిపట్టాడు. జమిందార్లు, దొరలు దోచుకున్న సొమ్మును తిరిగి దోచుకుని ప్రజలకు పంచుతూ.. మరోవైపు ఆయుధాలు సమకూర్చుకున్నాడు.తాను పుట్టి పెరిగిన ఖిలాషాపురంలోనే ఒక పెద్ద శత్రుదుర్భేద్యమైన దుర్గాన్ని నిర్మించాడు. అక్కడి నుంచే తన రాజ్యపాలన ఆరంభించాడు. తన సైన్యాన్ని వెంటేసుకుని వెళ్లి చిన్న చిన్న సంస్థానాలు, దొరల గడీలపై దాడులు చేసి వాటిని ఆక్రమించుకున్నాడు. రాజ కుటుంబంలో పుట్టకపోయినా.. రాజనీతిజ్ఞిని ప్రదర్శిస్తూ పేదోళ్లకు రాజయ్యాడు, అరాచకుల సింహస్వప్నంగా మారాడు. మొగలాయిలకు వ్యతిరేకంగా పోరాడిన పాపన్న 1709లో కన్నుమూశారు. ఆయన మరణంపై పలు కథనాలు ప్రచారంలో ఉన్నాయి. శత్రువుల చేతిలో కన్నుమూయడాన్ని అవమానంగా భావించిన పాపన్న తన బాకుతో తానే శిరచ్ఛేదనం చేసుకున్నాడని ప్రచారంలో ఉంది. దక్కన్ రాజ్యంపై ఢిల్లీ పెత్తనాన్ని ధిక్కరించి గోల్కొండ ఖిల్లాపై స్వతంత్ర్య బావుటా ఎగరేసిన సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం నేటికీ స్పూర్తిదాయకం. సమకాలీన రాజకీయాలకూ ఆయన ధిక్కార బాట ఆదర్శనీయం. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం అభినందనీయం.



- ఆలేటి రమేశ్
ప్రజా సంబంధాల అధికారి, 9948798982.

# మళ్లీ తెలంగాణలో వానలు

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 17 :**

తెలుగు రాష్ట్రాలకు మళ్లీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రేపు, ఎల్లుండి ఉరుములు, మెరుపులతో కూడాన వానలు పడే అవకాశముంది.. తెలంగాణకు ఎల్లో అలెర్టు కూడా జారీ చేసింది. అలాగే రానున్న రెండు రోజులు రాష్ట్రంలో తేలిపాటి నుంచి మోస్తరు వానలు పడే అవకాశం ఉందని ప్రకటించింది. రాష్ట్ర రాజధాని భాగ్యనగరంలో కూడా చిరు జల్లులు పడే అవకాశం ఉందట.బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి, యాదాద్రిభువనగిరి, సిద్ధిపేట, నల్లగొండ జిల్లాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. అటు ఏపీలోను ఉపరితల ఆవర్తనం కారణంగా వర్షాలు కురిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర ఆంధ్ర, కోస్తా జిల్లాల్లో వానలు పడొచ్చని అంచనా వేసింది. భారీ వర్షాలకు తోడు ఎగువన ఉన్న డ్యామ్ ల నుంచి అదనపు నీటిని విడుదల చేయడంతో రాష్ట్రంలోని అనేక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. పంజాబ్‌లోని హోషియార్‌పూర్, గురుదాస్‌పూర్, రూప్‌నగర్ జిల్లాల్లోని వరద బాధిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్‌ల కోసం నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ఆర్మీ, బీఎస్ఎఫ్ బృందాలు చర్యలు చేపట్టాయి. భాక్రా, పాంగ్ డ్యాంల నుంచి అదనపు నీటిని విడుదల చేయడంతో ఈ మూడు జిల్లాల్లోని పెద్ద ప్రాంతాలు ముంపునకు గురయ్యాయని అధికారులు తెలిపారు. డ్యామ్‌ల రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేయడంతో బియాస్, సట్లెజ్ నదుల్లో నీటిమట్టం క్రమంగా పెరిగింది.. అయితభారీ వర్షాల కారణంగా పంజాబ్‌లోని గురుదాస్‌పూర్‌లోని లోతట్టు ప్రాంతాలు వరదల పరిస్థితిని ఎదుర్కొంటున్నాయి.

# ఘనంగా బంజారాల తీజ్ పండుగ

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ మండలం, రాజబొల్లారం తండా లో బంజారాలు సంప్రదాయ పండుగ తీజ్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. మేడ్చల్ మండల ST సెల్ అధ్యక్షులు మాలోత్ ఆకాష్ నాయక్, తండా వాసుల ఆహ్వానం మేరకు ఈ కార్య క్రమనికి ముఖ్య అతిధిగా TPCC సీనియర్ అధికార ప్రతినిధి & మేడ్చల్ నియోజకవర్గం కో ఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరైయ్యారు. తీజ్ పండుగను బంజారాల సంప్రదా ప్రకారం వెదురు బుట్టలలో గోధుమలను నానబెట్టి తొమ్మిది రోజులు పూజ చేసి, గిరిజన యువతులు ప్రతిరోజు భక్తిశ్రద్ధలతో, నిష్ఠతో పూజ చేసి తమకు మంచి జరగాలని, పంటలు బాగా పండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని, అందరికీ మంచి జరగాలని ఆకాంక్షిస్తారు.

ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... బంజారా లు తమ సంప్రదాయ పండుగ తీజ్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రతి ఒక్కరు సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షిస్తూ తండా ప్రజలకు తన యొక్క తీజ్ పండగ శుభాకాంక్షలు తెలియ జేయడం జరిగింది.



తీజ్ పండుగ వేడుకలలో హరివర్ధన్ రెడ్డి తో పాటు మేడ్చల్ నియోజకవర్గం B బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, కంటోన్మెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రొండ మల్లా రెడ్డి, రాజబొల్లారం తండా MPTC మాలోత్ అంకిత నాయక్ మేడ్చల్ నియోజకవర్గం ST సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్, మేడ్చల్ నియోజకవర్గం ST సెల్ A బ్లాక్ ప్రధాన కార్యదర్శి మాలోతు రవి నాయక్, శామీర్పేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తుంకి బిక్షపతి, శామీర్ పేట్ మండల BC సెల్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్, పోచారం మున్సిపల్ ST అధ్యక్షులు గుగులోత్ విజయ్ నాయక్, తండా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాబు రావు నాయక్, శామీర్ పేట్ మండలం యూత్ ప్రెసిడెంట్ నవీన్ రెడ్డి, యాదారం గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ కుమార్, తండా నాయకులు నరేందర్ నాయక్, వినోద్ నాయక్, రవి నాయక్, రాజు నాయక్, మల్లికార్జున్ నాయక్, తండావాసులు గిరిజన మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# గులాబీ గూటికి జగ్గారెడ్డి..?

**జయభేరి, హైదరాబాద్, ఆగస్టు 17 :**

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ రాజకీయాల చాలా రసవత్తరంగా మారుతున్నాయి. ఎప్పుడు ఎటువైపు జంప్ చేస్తారో తెలియని పరిస్థితి కనిపిస్తోంది. కర్ణాటక ఎన్నికల్లో గెలిచిన ఊపుతో తెలంగాణలో కూడా అధికారంలో వస్తున్నామని జోష్ మీద ఉన్న కాంగ్రెస్‌కు పెద్ద జలక్ తగలనుందని తెలుస్తోంది. ఆ నియోజక వర్గంలో ఎన్ని ఎదురు దెబ్బలు తగులుతున్నా ప్రత్యర్థులను చిత్తు చేస్తూ గెలుస్తున్న ఓ ఎమ్మెల్యే పార్టీ మారుతున్నట్టు సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఆయన కాంగ్రెస్‌కు హ్యాండ్ ఇచ్చి కారు ఎక్కేస్తున్నారని పొలిటికల్ సర్కిల్‌లో బలంగా టాక్ నడుస్తోంది. దీనికి డేట్ కూడా ఫిక్స్ చేశారని సమాచారం. చాలా కాలంగా పీసీసీ చీఫ్ రేవంత్ వైఖరిపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న ఆ ఎమ్మెల్యే గులాబీ నేతలతో చాలా సఖ్యతగా ఉంటున్నారు. చాలా పనులు చేయించుకుంటున్నారు. ఈ మధ్య జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సొంత పార్టీ నేతలతో కంటే అధికార పార్టీ నేతలతోనే ఆయన ఎక్కువ గడిపినట్టు సహచరులు చెప్పుకుంటున్నారు. దీంతో ఆయన పార్టీ మార్పు ఖాయమనే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సదరు ఎమ్మెల్యే అసంతృప్తి స్వరం వినిపిస్తున్నారు. చాలా సందర్భాల్లో నేరుగా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. అధినాయకత్వానికి కూడా ఫిర్యాదులు చేశారు. డబ్బులకు ఆ సీట్ కొనుకున్నారని కామెంట్స్ కూడా చేశారు. ఇలాంటి అసంతృప్త నేతలు ఎన్ని కామెంట్స్ చేస్తున్నా అధినాయకత్వం మాత్రం రేవంత్‌కే సపోర్ట్ చేస్తుందన్నది ఆ ఎమ్మెల్యే చేస్తున్న ఆరోపణ. అందుకే ఈ మధ్య కాలంలో పార్టీలో యాక్టివ్‌గా ఉండటం లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న టైంలో ఓ నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నారట అందుకే పార్టీ మారాలన్న డెసిషన్‌కు వచ్చినట్టు చెప్పుకుంటున్నారు. 19 లేదా 20వ తేదీన కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరబోతున్నారని గట్టిగా టాక్ వినిపిస్తోంది.

# కాయలు ఉన్న చెట్టుకు రాళ్ల దెబ్బలు

## ప్రజల పక్షాన పోరాడే కాంగ్రెస్ నాయకులపై కేసులు సర్వసాధారణం

**జయభేరి, నారాయణపేట :**

కాయలు ఉన్న చెట్టుకు రాళ్ల దెబ్బలు ఎంత సాధారణమో ప్రజల పక్షాన పోరాడే మనలాంటి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై పోలీసులు కేసులు నమోదు చేయడం అంతే సాధారణమని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ గారు అన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ తెలంగాణలోని 17 పార్లమెంటరీ నియోజకవర్గాలకు ఇంచార్జ్ లను నియమించారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లా అధ్యక్షులు శ్రీహరి రావు ఆధ్వర్యంలో నిర్వహించిన మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంటరీ పరిశీలకులు, కర్ణాటక ఎమ్మెల్యే మోహన్ కుమార మంగళం, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు & మహబూబ్ నగర్ పార్లమెంటరీ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ప్రత్యేకత ఉందని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి వంటి బెబ్బులి మహబూబ్ నగర్ ప్రాంతానికి చెందిన నాయకుడు కావడం విశేషమని, అలాంటి నాయకుడిని గెలిపించుకునే బాధ్యత మహబూబ్ నగర్ నాయకులు, కార్యకర్తలపైనే ఉందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలు వ్యక్తుల కోసం పనిచేయకుండా పార్టీ గెలుపు కోసం పని చేసినట్లయితే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట నియోజకవర్గం ఇంచార్జ్ శివ రామ్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, మక్తల్, నారాయణపేట నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# విద్యార్థులకు న్యాయం చేయాలి

- విద్యార్థులను మోసం చేసిన శ్రీనిధి కళాశాల యాజమాన్యం పై కేసు నమోదు చేయాలి
- కళాశాల యాజమాన్య నిర్లక్ష్య వైఖరి వీడి, విద్యార్థులకు న్యాయం జరిగే చర్యలు చేపట్టాలి.
- శ్రీనిధి కళాశాల విద్యార్థుల ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలి
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టలక్ష్మణ్

**జయభేరి, ఘట్ కేసర్ :**

ఘట్కేసర్ ప్రెస్ క్లబ్ లో గురువారం నాడు అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీనిధి కళాశాల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలనీ పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ఘట్కేసర్ మండలంలో ఉన్న శ్రీనిధి కళాశాలకు ప్రభుత్వం నుండి ఎటువంటి యూనివర్సిటీ అనుమతులు లేకున్నా విద్యార్థులను తమ కళాశాలలో 300 పై చిలుకు విద్యార్థులను చేర్చుకొని విద్యార్థులను, విద్యార్థి తల్లితండ్రులను కళాశాల యాజమాన్యం మోసం చేసింది. ఒక్కో విద్యార్థి నుండి 2 నుండి 3 లక్షల వరకు ఫీజులను కట్టించుకున్నారు. విద్యార్థుల విలువైన సంవత్సరం కోల్పోకుండా వివిధ కళాశాలలో చేరే విధంగా ఉన్నత విద్యామండలి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అయినా కూడా కళాశాల యాజమాన్యం ఇంతవరకు విద్యార్థులకు న్యాయం చేయకుండా, ఇతర కళాశాలల్లో చేరే విద్యార్థులకు కట్టిన ఫీజును వెనక్కి ఇవ్వకుండా యాజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తుంది. ఇట్టి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేసారు. లేని యెడల విద్యార్థులను, విద్యార్థి తల్లితండ్రులను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా సమితి కార్యనిర్వాహక కార్యదర్శి ఎండీ అన్వర్, సహాయ కార్యదర్శి చిన్న, ఉపాధ్యక్షులు హరీష్, ఘట్కేసర్ మండల నాయకులు శశిధర్ తదితరులు పాల్గొన్నారు.






# జిల్లా కోర్టు న్యాయవాదులకు హెల్త్ కార్డుల పంపిణ

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్టు ద్వారా మంజూరు చేసిన హెల్త్ కార్డులను గురువారం జిల్లా జడ్జి బి ప్రతిమ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ... ఈ హెల్త్ కార్డుల వల్ల న్యాయవాదుల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బి వినోద్ కుమార్ ప్రతిపాదనలతో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ న్యాయవాదుల సంక్షేమం కోసం 100 కోట్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వాటి నిర్వాణకు తెలంగాణ న్యాయవాదుల వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఆడబ్బు ద్వారా వస్తున్న వడ్డీ తో ప్రతియేట న్యాయవాదుల నలుగురు కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల మెడి క్లైమ్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ట్రస్టు ద్వారా న్యాయవాదులకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయల అందిస్తున్నట్లు ఆయన సందర్భంగా తెలిపారు. ఇప్పుడు అందిస్తున్న మెడి క్లైమ్ రెండు లక్షల నుండి 5 లక్షల వరకు, కొత్త న్యాయవాదులకు కూడా హెల్త్ కార్డులను అందించేందుకు ప్రతిపాదనలు ఉన్నట్లు ఆయన తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం కోసం నిధులు సమకూర్చిన వినోద్ కుమార్, ముఖ్యమంత్రి కేసీఆర్ లకు ఈ సందర్భంగా న్యాయవాదుల పక్షాన రాజకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి రఘునందన్ రావు, ఉపాధ్యక్షులు వాల మహేందర్ రావు, కార్యవర్గ సభ్యులు కొట్టే తిరుపతి, సంపత్, పస్తమ్ ఆంజనేయులు, న్యాయవాదులు లచ్చిరెడ్డి, బాస సత్యనారాయణ రావు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



**జయభేరి, ఘట్ కేసర్ :**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడి మరో రూపమైన రంగనాయక స్వామి గోదా సమేతంగా కొలువైన క్షేత్రం ఎదులాబాద్ గ్రామంలోని శ్రీ గోదా సమేత మన్నార్ రంగనాయక స్వామి దేవస్థానం గరుడాద్రి క్షేత్రం. వారం రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహించే శ్రీ గోదా సమేత మన్నార్ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తూ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని గురువారం కలిసిన కాంగ్రెస్ పార్టీ ఘట్కేసర్ మండలాధ్యక్షులు కర్రె రాజేష్, ఎదులాబాద్ గ్రామ శాఖ సామల అమర్, ఎదులాబాద్ గరుడాద్రి క్షేత్రంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వినోద్, మెట్టు నర్సింహా, ఓం ప్రకాష్, చౌదరిగూడ గ్రామ అధ్యక్షులు కట్ట ఆంజనేయులు గౌడ్, అవుషాపూర్ గ్రామ అధ్యక్షులు సల్మాన్ ఖాన్, వెంకటాపురం గ్రామ అధ్యక్షులు పరమేష్ యాదవ్, వెంకట్ రెడ్డి, మంచాల ధనరాజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



నామాల గుండు X రోడ్డు వద్ద గుడ్డెంటి గౌతం, శ్రీకాంత్ ఆధ్వర్యంలో GS ఫిట్నెస్ స్టూడియో జిమ్ నీ శాసనసభ డిప్యూటీ స్పీకర్ పద్మారావు తో కలిసి ప్రారంభించిన BLR చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, BRS రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో సీతాఫల్మండి కార్పొరేటర్ మందుల హేమలత, BLR చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి కటార్ల భాస్కర్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆస్పత్రికి వెళ్లి పరామర్శించిన బిఎల్ఆర్

**జయభేరి, మీర్ పేట్:**

మీర్ పేట్ హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం వుండే వెంకటేశ్వరరావు యాక్సిడెంట్లో కాలికి తీవ్ర గాయమై నాచారం ప్రసాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, BRS రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఆర్థిక సహాయాన్ని అందించి, పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు లీతున్, అజిత్ బాబు, రాజేష్, నరేశ్, మృణల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**జయభేరి, ఉప్పల్ :**

చిలకనగర్ డివిజన్ కి చెందినా అబ్దుల్ మజీద్ (72) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, BRS రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి మాస శేకర్ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బండారి లక్ష్మారెడ్డి అనేక సేవా, సామజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారి కుమార్తెలు షేక్ కరీమ, షేక్ మున్ని, షేన్ షేన్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ డివిజన్ స్వరూప్ రెడ్డి కాలనీ ప్రెసిడెంట్, BRS పార్టీ సీనియర్ నాయకుడు పంగ మహేందర్ రెడ్డి నూతన కారును స్వయంగా నడిపి ప్రారంభించిన బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, BRS రాష్ట్ర నాయకులు బండారి లక్ష్మారెడ్డి.



# ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు

**జయభేరి, కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్లౌడ్‌బస్ట్ వల్ల భారీ వరదలు

**జయభేరి, షిమ్లా ఆగస్టు 17 :**

హిమాచల్ ప్రదేశ్‌లో ఆకస్మిక వర్షాలు, వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. షిమ్లాతో పాటు అనేక ప్రాంతాల్లో భీకర స్థాయిలో నష్టం. నాలుగు రోజులుగా కురుస్తున్న వానల వల్ల రోడ్లు, ఇండ్లు కొట్టుకుపోతున్నాయి. క్లౌడ్‌బస్ట్ వల్ల భారీ వరద రావడంతో.. రైల్వే ట్రాక్ కింద ఉన్న మట్టి ఊడ్చుకుపోయింది. ఆ రైల్వే ట్రాక్ వేలాడుతోంది దీనికి సంబంధించిన వీడియో ఒకటి వైరల్ అవుతోంది. ఇతర ప్రదేశాల్లోనూ రైల్వే ట్రాక్ అక్కడక్కడ ధ్వంసమైంది.

jayabheridaily.com
ప్రభాత
జయభేరి



## వ్యవసాయంలో అంతర కృషి యాంత్రికరణ

ప్రపంచ వరి పరిశోధన సంస్థ (international rice research institute) శాస్త్రజ్ఞులు డాక్టర్ పన్నీర్ సెల్వం, డాక్టర్ సూర్యకాంత్, డాక్టర్ సునీల్ కుమార్ జమ్ములపాలెం గ్రామంలో ఉన్న ప్రాణదార సంస్థను సందర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రాణధార సంస్థ చేయుచున్న పొడి నేలలో 30 సెంటీమీటర్ల ఎడమ సాలలో గోర్రుతో వెతపెట్టి విధానము, భారతదేశంలో ప్రాణధార వారు ప్రప్రదమముగా వరి పైరులో సన్న టైర్లు బిగించిన కుబోటో చిన్న ట్రాక్టర్ తో బురద నెలలో వరి విత్తనము విత్తు విధానము, పొడి నెలలో, బురద నెలలో కలుపు తీయుట, ఎరువులు వేయుట, మురుగు కాలువలు వేయుట, మందులు పిచికారి చేయు విధానము గురించి, వరి వ్యవసాయము సులువుగా, సుస్థిరముగా లాభచాటుగా చేయుట రైతులకు చాలా ఉపయోగమని వివరించారు. ప్రపంచ వరి పరిశోధన సంస్థ (IRRI) వారు ఈ నూతన విధానము భారతదేశంలోని ఇతర రాష్ట్రాలలో మరియు దక్షిణ ఆసియా ఖండంలోని ఇతర దేశాలలో విస్తరణకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమమునకు ప్రాణధార డైరెక్టర్ తుమ్మల యుగంధర్, నెక్కంటి కిరణ్ ప్రకాష్, కుర్ర పుండరీకాక్షుడు, గ్రామ రైతులు పాల్గొన్నారు.





**కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ మేడ్చల్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ గౌసుద్దీన్, ఇటీవలే బాధ్యతలు చేపట్టిన కూకట్పల్లి మండలము ఎమ్మార్వో జే స్వామి ని, బాలానగర్ మండలము ఎమ్మార్వో శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.**



## మొక్కలు నాటుదాం.. వాటిని సంరక్షించుకుందాం

**జయభేరి, మేడిపల్లి :**

తెలంగాణకు హరితహారంలో భాగంగా బోడుప్పల్ 5వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి భీమ్ రెడ్డి నగర్ లో డివిజన్ వాసులకు మొక్కలు ఇవ్వడం జరిగింది. తదనంతరం పద్మా రెడ్డి మాట్లాడుతూ... డివిజన్ లోని ప్రతి ఇంటికి మొక్కలు ఇవ్వడం జరుగుతుందని, వాటిని సంరక్షించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పన్నాల బుచ్చి రెడ్డి, 5వ డివిజన్ బి ఆర్ స్ అధ్యక్షులు పబ్బు సత్యనారాయణ, కరుణాకర్,వెంకటా చారి, గోపి రెడ్డి, ఉపేందర్, రమేష్, లక్ష్మయ్య, డివిజన్ మహిళలు, మున్సిపల్ సిబ్బంది, మీడియా మిత్రులు పాల్గొన్నారు.





# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

**పూర్వపు వరంగల్ జిల్లా, ప్రస్తుత జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించాడు. తండ్రి పేరు నాసగోని ధర్మన్నగౌడ్. చుట్టు పక్కల గ్రామస్తులు గౌరవంతో ధర్మన్నదొర అనేవారు. తండ్రి చిన్నతనంలోనే చనిపోయారు. సర్వమ్మ అతడి తల్లి. అందరు అతన్ని పాపన్న గౌడ్అని పాపన్న దొర అన్ని పిలిచేవారు. పాపన్న ఎల్లమ్మకు పరమ భక్తుడు. అతను శివున్ని కూడా ఆరాధించేవాడు. తల్లి కోరిక మేరకు గౌడ వృత్తిని స్వీకరించాడు. పాపన్న గౌడ్ మొట్టమొదటి బహుజన వీరుడు బహుజన చక్రవర్తి బహుజన నాయకుడు అయినా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జననం ఆగస్టు 18 1650. మరణం 1710.**



ధూళిమిట్ట శాసనం ప్రకారం ఆగష్టు 18, 1650 నాడు పాపన్న గౌడ్ వరంగల్ జిల్లాలో గౌడ్ కులంలో జన్మించాడు. గౌడ చరిత్రలో ముఖ్యమైన స్థానం ఉన్న వ్యక్తి ధూల్మిట్ట వీరగల్లు శాసనంలో ఇలా వుంది. " బండిపోత గౌడ షాపూర్ ఖిలా పులి గౌడ యేబది రొడ్డి షబ్బారాయుడ, పౌదరు పాపన్న గౌడ్. బాల్యంలో పశువులను కాస్తూ ఆనాటి సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులు గమనించేవాడు. తల్లి సర్వమ్మకు ఒక్క కొడుకు కావడంతో గారాబంగా పెంచింది. పాపన్న వంశం శైవమతస్థులై (శివభక్తులు) (గౌడు కులం వారు అందరు కూడ) నిత్యం పూజలు సంప్రదాయాలను తరాలుగా వస్తున్న సంప్రదాయా జీవితాన్ని యుక్త వయసు వచ్చే నాటికి క్రమక్రమంగా వ్యతిరేకించాడు. ఇతర కులాల వారితో తిరిగేవాడు. వీరిలో చాకలి సర్వన్న, మంగలి మాసన్న, కుమ్మరి గోవిందు, జక్కుల పెరుమాళ్లు, దూదేకుల పీరు, కొత్వాల్ మీరు సాహేబ్ పాపన్న ప్రధాన అనుచరులు. తల్లి సర్వమ్మ కోరికతో తాటిచెట్లు ఎక్కి (కలాలి) కల్లు గీయడం కులం పని చేయడం స్నేహితులు, పాపయ్య కల్లు తాగడం లోకం తీరు చుట్టుప్రక్కల జరుగుచున్న విషయాల గురించి చర్చలు గంటల తరబడి మాట్లాడుకునేవారు.

**హైదారాబాదు తురుష్క ఆగడాలు**

పదహారవ శతాబ్దంలో బహమనీ సుల్తానేట్ ఐదు చిన్న రాజ్యాలుగా విడిపోయింది. గోల్కొండ కుతుబ్ షాహి రాజవంశం నియంత్రణలోకి వచ్చింది. వారు పాలించటానికి చాలా తేలికైన ప్రాంతాన్ని వారసత్వంగా పొందారు. ముస్లిం సైనికులు భూమి పన్నుల (రకాలు, శిస్తూ) వసూలు విధానంతో ప్రజలను చాలా హింసాత్మకంగా ఇబ్బందులకు గురిచేస్తూ, పీడించి, రకరకాల పేర్లతో శిస్తులు వసూలు చేసేవారు. కులాల, మతలా పేర్లతో కూడా శిస్తులు వసూలు చేసేవారు. అలాగే గౌడ కులం వారికి తాటిచెట్లకు పన్ను వేసారు. ముస్లిం సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్ళేదారిలో పాపన్న కల్లు అమ్ముకొనే మండువాలో తురుష్క సైనికులు కల్లు తాగి డబ్బులు ఇవ్వకుండా హేళనగా నవ్వుకుంటు వెళ్ళేవారు. రెండు, మూడు సార్లు అలాగే జరిగింది.

**మొదటి తిరుగుబాటు**

తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని, కల్లు తాగి డబ్బులు ఇవ్వకున్నా, పాపన్న పెద్దగా పట్టించుకునే వాడు కాదు. తురుష్క సైనికులు నా వద్ద కల్లు తాగుచున్నారు. రాజు గారి సైనికులు అంటే చాల గౌరవనీయులు. అయినా సైనికులు రాజుగారికి శిస్తుల లెక్కలు అప్పగించాలి కదా, కల్లుకు డబ్బులు ఇచ్చిన లెక్క తగ్గును కద పొనీలే అనుకునేవాడు. ఒకరోజు సైనికులు పాపన్న వద్ద కల్లు తాగి వెళ్లిపోవుటకు సిద్ధం అవుచుండగా, కల్లు మండువాకు వస్తున పాపన్న స్నేహితుడు ఒకరు "ధనరాసులు ఉన్నా కల్లు తాగి డబ్బులు ఇవ్వలేని నిరుపేద తురుష్క సైనికులు వెళ్లిపోవుటకు సిద్ధం అయ్యారా" అని సరసంగా అన్నాడు. అందుకు తురుష్క సైనికుల్లో ఒకడు కోపంతో పాపన్న స్నేహితున్ని తన్నుటకు కాలు ఎత్తాడు. అది చూసి ఆ క్షణంలో కోపోద్రిక్తుడైన పాపన్న, తన వద్ద కల్లు గీయడానికి ఉపయోగించు గీత కత్తి, మారు కత్తిలో ఒకదానితో, ప్రాణ స్నేహితుణ్ణి తన్నుటకు కాలు ఎత్తిన సైనికుడి మెడ నరికాడు. దాంతో మిగాతా సైనికులు పాపన్న మీదికి యుద్ధానికి రావడంతో, ఎంతో బలవంతుడైన పాపన్న వారిని కూడా అంతమొందించాడు. ఇక అక్కడ మిగిలింది పాపన్న ప్రాణ స్నేహితులు, సైనికుల గుర్రాలు, వసూలు చేసిన రాజుగారి ధనరాసులు మాత్రమే. పేదవారిని పీడించి వసూలు చేసిన డబ్బులు వారికే ఉపయోగపడాలి అంటు పాపన్న స్నేహితులతో గుర్రాలతో, డబ్బులతో ఇంటికి చేరాడు. తురుష్క రాజ్యంలో విప్లవకారుడు అయ్యాడు. అప్పటి నుండి తురుష్క సైనికులు శిస్తులు వసూలు చేసుకొని వెళ్ళేదారిలో, పాపన్న అతని స్నేహితులతో కలసి తిరుగుబాట్లు ప్రారంభించాడు. అలా మొదలైన తిరుగుబాటుతో ఆయుధాలు, గుర్రాలు, డబ్బులు కూడా సమకూర్చుకున్నాడు. యుద్ధవిద్యలు నేర్చుకున్నాడు. పేదవారికి డబ్బులు సహాయం చేయడంతో పాపన్న పేరు జనగాం ప్రదేశంలో మారుమోగింది. గ్రామాల్లోని యువకులు పాపన్న వద్ద సైనికులుగా చేరారు. వారికి యుద్ధవిద్యలు నేర్పించి, అతి తొందరలోనే 3,000 మందిని సొంతంగా సైనికులుగా సమక్నూచుకున్నాడు. వారి దాడుల వల్ల కలిగే నష్టం కారణంగా వారిని స్థానిక జమీందార్లు (వంశపారంపర్య అధిపతులు భూస్వాములు), ఫౌజ్‌దార్లను తరిమికొట్టారు.

**భువనగిరి కోటపై తిరుగుబాటు**

తెలంగాణాలో మొఘల్ రాజు అప్పటి పాలకుల, అంతకంతకు పెరుగుతున్న ముస్లింల ఆధిపత్యాన్ని అంతం చెయ్యాలని, తాబేదారులు, జమీనుదారులు, జాగీర్దారులు, దొరలు, భూస్వాములు చేసే దురాగతాలను గమనించి గోల్కొండ కోటపై బడుగువారి జెండాను ఎగురవేయాలని నిర్ణయించి ఆ దిశగా ప్రస్థానం ప్రారంభించాడు. అయితే పాపన్నకు ఎలాంటి వారసత్వ నాయకత్వం కాని, ధనంకాని, అధికారం కాని లేవు. గెరిల్ల సైన్యాన్ని తయారు చేసి, ఆ సైన్యం ద్వారా మొగలు సైన్యం పై దాడి చేసి, తన సొంత ఊరు ఖిలాషాపూర్ ని రాజధానిగా చేసుకొని, 1675 లో సర్వాయి పేటలో తన రాజ్యాన్ని స్థాపించాడు. అతని తరపున పోరాడటానికి గెరిల్ల సైన్యాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలను పెంచగల సామర్థ్యం అతని 10,000 -12,000 విస్తృతంగా పెంచడానికి అవసరమైన సంఖ్యకి సాక్ష్యం.

పాపన్న ఛత్రపతి శివాజీకి సమకాలికుడు. శివాజీ ముస్లింల పాలన అంతానికి మహారాష్ట్రలో ఎలాగైతే పోరాడాడో, పాపన్న కూడా తెలంగాణాలో ముస్లింల పాలన అంతానికి పోరాడారు. 1687 1724 వరకు అప్పటి మొగల్ చక్రవర్తి ఔరంగజేబు సైన్యానికి వ్యతిరేకంగా పోరాడాడు. పాపన్న ఒక్కో ప్రాంతాన్ని ఆక్రమించి విజయ దుర్గాలు నిర్మించాడు. 1678 వరకు తాటికొండ, వేములకొండలను తన ఆధీనంలోకి తెచ్చుకొని దుర్గాలను నిర్మించాడు. ఒక సామాన్య వ్యక్తి శతృదుర్భేద్యమైన కోటలను వశపర్చుకోవడం అతని వ్యూహానికి నిదర్శనం. సర్వాయిపేట కోటతో మొదలుపెట్టి దాదాపు 20 కోటలను తన అధీనంలోకి తెచ్చుకున్నాడు. అతని ఆలోచనలకు బెంబేలెత్తిన భూస్వాములు, మొగలాయి తొత్తులైన నిజాములు, కుట్రలు పన్ని సైన్యాన్ని బలహీనపర్చారు. 1700 1705 మధ్యకాలంలో ఖిలాషాపురంలో మరొక దుర్గం నిర్మించాడు. ఒక్కో మెట్టు ఎక్కుతూ దాదాపు 12 వేల సైనికులను సమకూర్చుకొని ఎన్నో కోటలను జయించి చివరకు గోల్కొండ కోటను స్వాధీనపర్చుకొని 7 నెలలపాటు అధికారం చెలాయించాడు. తెలంగాణలో మొగలాయి విస్తరణను తొలిసారిగా అడ్డుకున్నది సర్వాయి పాపన్నే. అతని సామ్రాజ్యం తాటికొండ, కొలనుపాక, చేర్యాల నుండి కరీంనగర్ జిల్లా లోని హుస్నాబాద్, హుజూరాబాద్ వరకు విస్తరించింది. పాపన్న ముస్లిం మతానికి చెందిన ఒక స్త్రీని వివాహం చేసుకున్నాడు. ఆమె భువనగిరి కోట ఫౌజ్దార్ (మిలిటరీ గవర్నర్) సోదరి. భువనగిరి కోటను రాజధానిగా చేసుకొని అతను ముప్పై సంవత్సరాలు పరిపాలించాడు. జానపద కళాకారులు తరతరాలుగా 3, 4 వందల ఏండ్లు గడిచినా, జానపద కథలలో పాపన్న చరిత్ర ఇప్పటికీ స్థానికంగా పాడతారు. జానపద, భాషా శాస్త్రాన్ని అధ్యయనం చేసిన సందర్భంలోనే చాలా సాక్ష్యాలు సేకరించబడ్డాయి. పాపన్న ఒక సాధారణ గౌడ కుటుంబం నుండి వచ్చిన వాడు కనుక అతనికి ప్రజల కష్టనష్టాలన్నీ తెలుసు. అందుకే పాపన్న రాజ్యంలో పన్నులు లేవు. ఖజానా కొరకు అతను జమిందార్, సుబేదార్లపై తన గెరిల్ల సైన్యంతో దాడి చేయించేవాడు. పాపన్న అనేక ప్రజామోద యోగ్యమైన పనులు చేసాడు. అతని రాజ్యంలో సామజిక న్యాయం పాటించేవాడు. తాటి కొండలో చెక్ డాం నిర్మించాడు. అతను ఎల్లమ్మకు పరమ భక్తుడు కావున హుజురాబాద్ లో ఎల్లమ్మ గుడి కట్టించాడు. అది రూపం మారినా నేటికీ అలానే ఉంది.

మొఘల్ చక్రవర్తి అయిన షాజహాన్ కుతుబ్ షాహి సుల్తాన్ నుండి ఖచ్చితమైన ఆదేశాలు ప్రారంభించాడు. అతని కుమారుడు ఔరంగజేబును గోల్కొండలో ప్రాతినిధ్యం వహించడానికి పంపాడు. ఔరంగజేబు చివరికి 1687 లో ఈ ప్రాంతంపై పూర్తి నియంత్రణ సాధించాడు. పాపన్న గెరిల్ల సైన్యంతో మొగల్ సైన్యం పై దాడి చేస్తున్నాడని ఔరంగజేబుకు తెలిసింది. అతడు రుస్తుం దిల్ ఖాన్ కు బాధ్యతలు అప్పగించాడు. రుస్తుం దిల్ ఖాన్ యుద్ధానికి ఖాసింఖాన్ ను పంపించాడు. షాపూర్ వద్ద ఇరు సైన్యాలు తలపడ్డాయి. నెలలపాటు యుద్ధం జరిగింది. చివరికి రుస్తుం దిల్ ఖాన్ రంగం లోకి దిగాడు. సుమారు 3 నెలలపాటు యుద్ధం జరిగింది. పాపన్న తన ప్రాణ స్నేహితున్ని కోల్పోయాడు. దాంతో ఆయన యుద్ధాన్ని విరమించుకొని, అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. మొగల్ సైన్యాలు అతని కోసం వెతకడం ప్రారంభించాయి. అయితే పాపన్న తన సొంత ఊరు జనగామకు వెళ్లి అక్కడ గౌడ కులం వారు ఎక్కువగా ఉండే చోట జీవితం గడిపాడు. 1707లో ఔరంగజేబు మరణించిన తరువాత గోల్కొండలో సింహాసనన్ని అధిష్టించాడు. కొత్తగా రాజు అయిన తర్వాత దక్కన్ పాలకుడు కంబక్ష్ ఖాన్ బలహీన పాలనను చూసిన పాపన్న 1708 ఏప్రిల్ 1 లో వరంగల్ కోటపై దాడి చేసాడు. అయితే ఈ దాడిలో పాపన్న పట్టుబడ్డాడు. శత్రువు చేతిలో చావడం ఇష్టం లేని పాపన్న తన బాకుతోనే గుండెల్లో పొడుచుకొని చనిపోయాడు. 1710 లో పాపన్న తలని గోల్కొండ కోట ముఖద్వారానికి వేళ్ళాడ దీసారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన లండన్ లో ఉన్న కేంబ్రిడ్జ్ యునివర్సిటీ పాపన్న మహారాజ్ చరిత్ర పై అధ్యయం చేయించి పుస్తకాలను ముద్రించింది. సర్ధార్ పాపన్న ముఖ చిత్రంతో కేంబ్రిడ్జ్ యునివర్సిటీ రెండు పుస్తకాలలో (ది న్యూ కేంబ్రిడ్జ్ హిస్టరీ ఆఫ్ ఇండియా, ది సోషల్ హిస్టరీ ఆఫ్ ది డెక్కన్) చరిత్రను ముద్రించింది. బ్రిటిష్ ప్రభుత్వం లండన్ లోని "విక్టోరియా అండ్ ఆల్బర్ట్" మ్యూజియంలో సర్ధార్ పాపన్న మహారాజ్ శాశ్వత శిలా విగ్రహాన్ని ఏర్పాటు చేసింది.

1707లో ఔరంగజేబు మరణించిన తర్వాత బహదూర్ షా 63 సంవత్సరాల వయసులో ఢీల్లీ సింహాసనన్ని అధిష్టించాడు. ఆయన 2వ సోదరుడు ముహమ్మద్ కాంబక్ష్ గోల్కొండలో సింహాసనాన్ని అధిష్టించాడు. ఔరంగజేబు తరువాత రాజ్యాధికారానికి వారసుల మధ్య యుద్ధం సంభవించింది. ఔరంగజేబు చిన్న కుమారుడు రాకుమారుడు ముహమ్మద్ అజాం షాహ్ తనకుతానే చక్రవర్తిగా ప్రకటించి బహదూర్ షాతో యుద్ధం చేసి యుద్ధంలో మరణించాడు. మరొక సోదరుడు ముహమ్మద్ కాంబక్ష్ 1709లో మరణించాడు. గోల్కొండలో సింహాసనం సందీ కాల వ్యవస్థ ఆ సమయంలో గోల్కొండకోట సింహాసనాన్ని స్వాధీనపర్చుకొని ఏడు నెలల పాటు అధికారం చెలాయించాడు. ఈ తిరుగుబాటుతో ఆధునిక భావాలున్న బహదూర్ షా పాపన్నతో సత్సంబంధాలు ఏర్పరుచుకున్నాడు. ప్రతి ఆరుమాసాలకు ఢిల్లీకి కప్పం చెల్లించాలి అనేది వారి ఒప్పందం. దానికి పాపన్న మొదట కప్పం చెల్లించి, ఆరు మాసాల కాలం తరువాత తనకు తానే చక్రవర్తిగా ప్రకటించి ఢిల్లీకి కప్పం చెల్లించలేదు. తన బావమరిది ఫౌజార్‌తో సహా పాపన్న మరొక కోటను ముట్టడి చేస్తున్నప్పుడు వారి బందీలను తారుమారు చేసి కోటను స్వాధీనం చేసుకోగలిగారు. ఆ సమయంలో బహదూర్ షా గోల్కొండకోట ముట్టడి చేయడానికి అనేక వేల మంది బలగాలను పంపాడు. ఇది సుదీర్ఘమైన యుద్ధంగా మారి, మార్చి 1710 వరకు కొనసాగింది. అప్పటికి పాపాన్న గెరిల్ల సైన్యం సంఖ్య సుమారు 12,000 కు రెట్టింపు చేశాడు. కనీసం 30,000 మంది సైనికులు, అశ్వికదళం పదాతిదళం స్థానిక భూస్వాములు సరఫరా చేస్తారు. యుద్ధం జరుగుతున్న రోజుల్లోనే ఓ రాత్రి పాపాన్న బావమరిది చేత పట్టుబడ్డాడు. కొద్ది రోజుల తరువాత అతన్ని ఉరితీశారు. సాంప్రదాయిక వృత్తాంతాలు ఉరితీసే పద్ధతి శిరచ్ఛేదం అని, ఆ తరువాత అతని మృతదేహాన్ని ముక్కలుగా చేసి అతని తల ఢిల్లీకి పంపారని చెప్పారు. చరిత్రకారులు రిచర్డ్స్, రావు పాపన్న ప్రయత్నాన్ని "ద్వంద్వ తిరుగుబాటు" గా సూచిస్తారు. చరిత్రకారులు మెట్‌కాల్ఫ్‌లు ఇతరులతో పాటు ఉపయోగించారు. మొఘల్ సామ్రాజ్యంలో చెలామణి అవుతున్న అధికారిక నివేదికలపై తన రచనలను ఆధారంగా చేసుకున్న సమకాలీన చరిత్రకారుని రచన కూడా ఉంది.



జయభేరి
సినిమా

## నాకు నేనే పోటీ!



సినీ రంగంలో పోటీ గురించి అస్సలు ఆలోచించనని, ప్రతి చిత్రాన్ని ఓ సవాలుగా భావిస్తు నటిగా పరిణతి సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నానని చెప్పింది బాలీవుడ్ అగ్ర నటి కియారా అద్వాణీ. ప్రస్తుతం ఈ భామ 'గేమ్ ఛేంజర్' 'వార్2' వంటి చిత్రాల్లో నటిస్తున్నది. వివాహానంతరం కెరీర్ మరింత ఊపందుకుందని, కథల ఎంపికలో కూడా తన ప్రాధాన్యతలు మారాయని చెప్పిందీ భామ. ఆమె మాట్లాడుతూ 'ఇండస్ట్రీలో ప్రతీ నటికి కొన్ని ప్రత్యేకతలుంటాయి. అందుకే కెరీర్‌పరమైన పోటీ గురించి పట్టించుకోను. వృత్తిపరంగా గత ఏడాది కంటే నేడు ఎంత మెరుగ్గా ఉన్నామన్నదే నాకు ప్రధానం. నాతో నేను పోటీ పడుతూ ఉత్తమ నటిగా పరివర్తన పొందే క్రమాన్ని ఆస్వాదిస్తున్నా. కాలం గడుస్తున్న కొద్దీ మన ప్రతిభాపాటవాల్లో ఎంతో కొంత మార్పు ఉండాలి. అలా లేకుంటే సమయం వృథా అయినట్లే. రెండేళ్ల క్రితంతో పోల్చితే సినిమాల ఎంపికలో మరింత పరిణతి వచ్చింది. నటిగా నా ప్రయాణం గర్వంగా ఉంది' అని చెప్పుకొచ్చింది.

# కింగ్ ఆఫ్ కోథా.. గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్



దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ 'కింగ్ ఆఫ్ కోథా'. ఐశ్వర్య లక్ష్మీ హీరోయిన్ గా నటిస్తున్నారు. జీ స్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ నిర్మించిన ఈ చిత్రానికి అభిలాష్ జోషి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ నేషనల్ వైడ్ ట్రెండింగ్ లో వుంది. హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మీ విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలని పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్ట్ లోకి ఎలా వచ్చారు ?**

కెరీర్ బిగినింగ్ నుంచి మలయాళంలో సినిమాలు చేస్తున్నాను. ఎప్పటి నుంచో దుల్కర్ తో సినిమా చేయాలని వుండేది. ఇది వరకు కొన్ని ప్రాజెక్ట్స్ కోసం చర్చలు జరిగాయి కానీ కుదరలేదు. ఫైనల్ గా ఈ సినిమాతో కుదిరింది. దర్శకుడు అభిలాష్ జోషి ఈ సినిమా స్కేల్ గురించి చెప్పినపుడు చాలా ఆసక్తికరంగా అనిపించింది. చాలా బిగ్గెస్ట్ సినిమా. ప్రొడక్షన్ పరంగా భారీ చిత్రం. చాలా మాసీవ్ సెట్స్ వేశాం. ప్రతి షాట్ చాలా నిండుగా వుంటుంది. అచ్చమైన తెలుగు సినిమాలా వుంటుంది. ఇంతపెద్ద స్కేల్ లో మలయాళీ సినిమాలో భాగం కావడం నాకు ఇదే తొలిసారి. చాలా మంచి టీం, బెస్ట్ టెక్నిషియన్స్ తో కలసి ఈ సినిమా చేశాం. నేను పని చేసిన చిత్రాలలో ఇదొక బెస్ట్ ప్రొడక్షన్స్ హౌస్.

**ఇలాంటి సినిమాల్లో హీరోయిన్ స్క్రీన్ టైమ్ తక్కువగా వుంటుంది.. మీ పాత్ర ఎలా వుండబోతుంది?**

ఇందులో చాలా కీలకమైన పాత్రలో కనిపిస్తాను. మట్టికుస్తీ లాంటి చిత్రాలలో పోల్చుకుంటే ఇందులో నా పాత్ర స్క్రీన్ టైం తక్కువగానే ఉన్నప్పటికీ కథలో చాలా ప్రాధన్యత వుంటుంది. పొన్నియన్ సెల్వన్ లో నా పాత్ర సినిమా అంతా లేకపోవచ్చు, కానీ ఆ చిత్రంలో గుర్తుపెట్టుకునే పాత్రల్లో అదొకటి. నా పాత్రతో ఈ కథకు ఒక పరిపూర్ణత వస్తుంది.

**మీ పాత్రలో ఛాలెంజింగా అనిపించిన అంశాలు ఏమిటి ?**

ఎమోషనల్ సీన్స్ చేసినప్పుడు చాలా ఛాలెంజింగా అనిపించింది. ఇందులో నా పేరు తార. దుల్కర్ పేరు రాజు. వారి మధ్య అందమైన లవ్ స్టోరీ కూడా వుంది. చాలా ఆసక్తికరంగా వుంటుంది. ఈ లవ్ స్టోరీ కి బ్రిలియంట్ మ్యూజిక్ ట్రాక్ వుంటుంది. ఇది రాజు చుట్టూ తిరిగే కథ. అందులో నా పాత్ర చాలా కీలకంగా వుంటుంది.

**మీరు సినిమా చేయడానికి ఆసక్తిని కలిగించిన అంశాలు ఏమిటి ?**

ఒక్క మాట లో చెప్పాలంటే.. దుల్కర్ సల్మాన్. అలాగే కథ, స్కేల్ చాలా గ్రాండ్ గా వుంటుంది. చాలా మంది వెటరన్స్ తో కలసి పని చేసే అవకాశం దొరికింది.

**కథ ఫిక్షనా.. లేదా యధార్ధ సంఘటనలు ఆధారంగా తీశారా ?**

ఇది ఫిక్షనల్ స్టోరీ. కోథా అంటే టౌన్ అని అర్ధం. అదొక ఫిక్షనల్ టౌన్. ఐతే యధార్ధ పరిస్థితులని ప్రతిబింబిస్తుంది. చాలా గొప్ప సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది.

**కొత్త దర్శకుడు అభిలాష్ కథ చెప్పినపుడు ఎలా అనిపించింది ?**

మట్టికుస్తీ షూటింగ్ సమయంలో ఈ కథని చెప్పారు. నా పాత్రే కాదు సినిమాలోని అన్ని పాత్రలని వివరించి చెప్పారు. ఆయన చెప్పినప్పుడే కథని విజువలైజ్ చేసుకున్నాను. కొత్త దర్శకుడైనప్పటికీ ఎంతో అనుభవం వున్న దర్శకుడిలా ఈ చిత్రాన్ని తీశారు. ప్రతి విషయం పట్ల అతనకి చాలా క్లారిటీ వుంది.

**దుల్కర్ సల్మాన్ గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

దుల్కర్ సల్మాన్ ట్రూ జెంటిల్ మెన్. తనతో మాట్లాడితే ఏదైనా నేర్చుకునేలా వుంటుంది. ఏదైనా సలహా అడిగితే హెల్ప్ చేస్తారు. చాలా వినయంగా వుంటారు. నాకే కాదు దుల్కర్ తో వర్క్ చేయడం ఎవరికైనా ఆనందంగా వుంటుంది. ప్రతి ఒక్కరిని సమానంగా గౌరవిస్తారు.

**సినిమా నిర్మాతల గురించి ?**

దుల్కర్, వేఫేరర్ ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని భారీగా నిర్మించారు. ఈ సినిమాలో ప్రతిది రిచ్ గా వుంటుంది. ఎక్కడ రాజీపడకుండా కథకు కావాల్సింది సమకూర్చారు. నటీనటులందరినీ ఎంతో మర్యాదగా చూసుకున్నారు.

**ఈ చిత్రం మ్యూజిక్ గురించి ?**

ఇందులో రెండు పాటలు వున్నాయి. షాన్ రోమన్ ఒక పాట చేశారు. మరో పాట, నేపధ్య సంగీతం జేక్స్ బిజోయ్ చేశారు. మ్యూజిక్ బ్రిలియంట్ గా వుంటుంది. చాలా ఎంజాయ్ చేస్తారు.

**మీరు ఎలాంటి చిత్రాలు చేయాలని అనుకుంటారు?**

నాకు అన్ని రకాల చిత్రాలు చేయాలని వుంటుంది. దసరా సినిమా నాకు చాలా నచ్చింది. కీర్తి సురేష్ పాత్ర నాకు చాలా ఇష్టం. అలాంటి పాత్ర చేయాలని వుంటుంది. మహానటి సినిమా కూడా చాలా ఇష్టం. సమంత గారి సినిమాలు కూడా ఇష్టం. ఓ బేబీ నా ఫేవరేట్. అలాగే సాయి పల్లవి కూడా చాలా ఇష్టం. ఫిదా రెండు సార్లు థియేటర్ లో చూశాను. నటనతో పాటు డ్యాన్స్ తో కట్టిపడేశారు. శ్రీలీల డ్యాన్స్ ని చాలా ఎంజాయ్ చేస్తాను.

**తెలుగులో మీకు ఇష్టమైన హీరో ? హీరోయిన్ ?**

అల్లు అర్జున్ గారు. తన స్టయిల్ తో ప్రేక్షకులని కట్టిపడేస్తారు. హీరోయిన్స్ విషయానికి వస్తే సమంత, సాయి పల్లవి మధ్య టై పడుతుంది (నవ్వుతూ). రీసెంట్ గా శ్రీలీల అంటే కూడా ఇష్టం.

**మీ నిర్మాణంలో సినిమాలు చేస్తున్నారా ?**

గార్గి, కుమారి చిత్రాలు నిర్మాతగా ఆనందాన్ని ఇచ్చాయి. అయితే మరో ఏడాదిన్నర పాటు నిర్మాణంపై ఆలోచనలు లేవు.

**కొత్తగా చేస్తున్న చిత్రాలు ?**

తమిళంలో ఓ సినిమా చేస్తున్నా. త్వరలోనే అనౌన్స్ మెంట్ వస్తుంది. మరికొన్ని కథలు వింటున్నా.

**డ్రీమ్ రోల్స్ ఉన్నాయా ?**

డ్రీమ్ రోల్స్ అంటూ ప్రత్యేకంగా లేవు, కానీ నేను చేసి పాత్రలు గుర్తుండిపోయేలా ఉండాలని కోరుకుంటాను. నిజానికి అదే పెద్ద డ్రీమ్. దాని కోసం ఒకొక్క అడుగూ వేసుకుంటూ వెళ్తున్నాను.

# రీ రిలీజవుతోన్న 'రఘువరన్ బీటెక్'



జాతీయ పురస్కార గ్రహీత ధనుష్ కథానాయకుడిగా నటించిన చిత్రం 'రఘువరన్ బీటెక్'. శ్రీ స్రవంతి మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత 'స్రవంతి' రవికిశోర్ తెలుగులో విడుదల చేశారు. జనవరి 1, 2015లో విడుదలైన ఈ సినిమా సంచలన విజయం సాధించింది. తమిళంలో జులై 18, 2014లోనే 'వేలై ఇళ్ళ పట్టదారి' విడుదలైంది. విద్యార్థుల నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా, ఆ కాన్సెప్ట్ నచ్చడంతో 'స్రవంతి' రవికిశోర్ తెలుగులో విడుదల చేశారు. తెలుగు ప్రేక్షకులకూ సినిమా నచ్చడమే కాదు, ధనుష్ కంటూ మార్కెట్ క్రియేట్ అయ్యింది. ఇప్పుడీ సినిమాను శుక్రవారం రీ రిలీజ్ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ... రెండు తెలుగు రాష్ట్రాల్లో వందకు పైగా థియేటర్లలో విడుదల చేస్తున్నారు. ఆంధ్ర, సీడెడ్, నైజాం... ప్రతి ఏరియాలో బుకింగ్స్ ఓపెన్ చేయడమే ఆలస్యం హౌస్ ఫుల్స్ అవుతున్నాయి. 'రఘువరన్ బీటెక్' రీ రిలీజ్ సందర్భంగా 'స్రవంతి' రవికిశోర్ మాట్లాడుతూ ''కొన్ని సినిమాలను ఎవర్ గ్రీన్ మూవీస్ అంటుంటాం. అటువంటి చిత్రమే 'రఘువరన్ బీటెక్'. ప్రతి తరంలోని విద్యార్థులకు కనెక్ట్ అయ్యే చిత్రమిది. స్టూడెంట్స్, వాళ్ళ ఫ్యూచర్ ప్లాన్స్, కెరీర్ స్ట్రగుల్స్ గురించి బాగా డిస్కస్ చేశారు. ప్రముఖ దర్శకుడు కిశోర్ తిరుమల తెలుగు డైలాగ్స్ రాశారు. డబ్బింగ్ డైలాగ్స్ తరహాలో కాకుండా ఆయన రాసిన మాటలన్నీ ఒరిజినల్ సినిమాకు రాసినట్టు రాశారు. ధనుష్ అయితే పాత్రలో జీవించారు. ఆయనలో చాలా మంది విద్యార్థులు తమను తాము చూసుకున్నారు. అడ్వాన్స్ బుకింగ్స్ చూస్తుంటే ఇప్పటికీ చూసుకుంటున్నారని అనిపిస్తోంది. ప్రజెంట్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్లలో ఒకరైన అనిరుధ్ కెరీర్ స్టార్టింగ్‌లో చేసిన సినిమాల్లో ఇదీ ఒకటి. ఎక్స్‌ట్రాడినరీ సాంగ్స్ అందించారు. రీ రికార్డింగ్ కూడా అద్భుతంగా ఉంది. తెలుగులో అనిరుధ్ ఫస్ట్ హిట్ ఇది. ఈ సినిమా తర్వాత ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది'' అని అన్నారు.



# ప్రత్యేకంగా హారర్ థ్రిల్లర్ జానర్ చిత్రాలకు

## నైట్ షిఫ్ట్ స్టూడియోస్ నిర్మాణ సంస్థ ప్రారంభమైంది

నైట్ షిఫ్ట్ స్టూ డియోస్ ని ప్రారంభించారు. ప్రారంభ సమయంలోనే తాము నిర్మించబోయే మొదటి సినిమాని ప్రకటిస్తున్నట్లు నిర్మాతలు తెలిపారు. చెప్పినట్లుగానే మొదటిచిత్రాన్ని ఘనంగా ప్రకటించారు. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ నిర్మిస్తున్న మొదటి చిత్రం 'భ్రమయుగం'లో ప్రముఖ నటుడు మమ్ము ట్టి నటిస్తున్నారు. రాహుల్ సదాశివన్ రచనదర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నైట్ షిఫ్ట్ స్టూ డియోస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. చిత్ర ప్రకటన సందర్భంగా ప్రముఖ నటుడు మమ్ముట్టి మాట్లాడుతూ.. "#NS1 ఒక ఉత్తేజకరమైన చిత్రం. నేను మును పెన్నడూ పోషించని పాత్రను పోషిస్తున్నందున ఈ చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను. దర్శకుడు రాహుల్ అద్భుత ప్రతిభ, నిర్మాతలు రామ్‌శశిల అభిరుచి ఈ చిత్రాన్ని మరింత ప్రత్యేకం చేశాయి." అన్నారు. రచయిత, దర్శకుడు రాహుల్ సదాశివన్ మాట్లాడుతూ.. "మమ్ము ట్టిగారి సినిమాకిదర్శకత్వం వహించాలనే కలను సాకారం చేసుకుంటున్నందుకు చాలా ఆనందంగా ఉంది. 'భ్రమయుగం' అనేది కేరళలోని చీకటి యుగాల నేపథ్యంలో సాగేకథ. దీనిని అద్భు తంగా మలచడానికి నిర్మా తల సహకారం లభించినందుకు సంతోషిస్తున్నా ను. ప్రపంచవ్యా ప్తంగా ఉన్న మమ్ము క్కా అభిమానులకు, ఈ జానర్ ని ఇష్టపడేవారికి ఇది ఒక ట్రీట్ అవుతుందని ఆశిస్తున్నా ను." అన్నారు. రామచంద్ర 2016 లో వైనాట్ స్టూడియోస్ లో చేరే వరకు ఒక దశాబ్దం పాటు సొంతంగా చిత్ర నిర్మాణాలు చేపట్టారు. ఇప్పుడు వైనాట్ స్టూడియోస్ వ్యవస్థాపకుడు, నిర్మాత ఎస్.శశికాంత్ భాగస్వామ్యంతో చిత్ర నిర్మాణ రంగంలో కొత్త ట్రెండ్ కి శ్రీకారం చుట్టారు. గత ఏడు సంవత్సరాలుగా శశికాంత్ రామచంద్ర పలు విజయవంతమైన చిత్రాలను నిర్మించారు. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ వ్యవస్థాపకుడు, నిర్మాత చక్రవర్తి రామచంద్ర మాట్లాడుతూ.. "హారర్ జానర్‌పై నాకున్న అభిరుచి, రిచ్ కంటెంట్ మరియు ప్రతిభావంతులైన ఫిల్మ్‌మేకర్‌లతో సంవత్సరాల తరబడి పనిచేసిన అనుభవం, ప్రపంచస్థాయి చిత్రాలను రూపొందించాలనే తపనతో 'నైట్ షిఫ్ట్ స్టూడియోస్'ని ప్రారంభిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు. నిర్మా తలు చక్రవర్తి రామచంద, ఎస్. శశికాంత్ మాట్లాడుతూ.. "మా సంస్థలో మొదటిసినిమానే లెజెండరీ నటుడు మమ్ము క్కా (మమ్ముట్టి) తో చేసేఅవకాశం రావడం గౌరవంగా భావిస్తున్నాము. మమ్ము క్కా యొక్క అసమానమైన ఇమేజ్ తో ఈ చిత్రం మరో స్థాయికి వెళ్తుంది. 'భ్రమయుగం" అనేది ప్రతిభావంతులైన నటీనటులు, సాంకేతిక నిపుణులతో కలిసి మా దర్శకుడు రాహుల్ సృష్టించిన అద్భు త ప్రపంచం" అన్నా రు. 'భ్రమయుగం" చిత్రాన్ని కొచ్చి మరియు ఒట్టపాలంలో భారీస్థాయిలో చిత్రీకరిస్తున్నా రు. ఈ చిత్రంలో అర్జున్ అశోకన్, సిద్ధార్థ్ భరతన్, అమల్దా లిజ్ ఇతర ముఖ్య పాతల్రు పోషిస్తున్నా రు. సినిమాటోగ్రాఫర్ గా షెహనాద్ జలాల్, ప్రొడక్షన్ డిజైనర్ గా జోతిష్ శంకర్, ఎడిటర్గా షఫీక్ మహమ్మద్ అలీ, సంగీత దర్శకుడిగా క్రిస్టో జేవియర్ వ్యవహరిస్తున్నా రు. టిడిరామకృష్ణన్ డైలాగ్స్ అందిస్తున్న ఈ సినిమాకి మేకప్ రోనెక్స్ జేవియర్, కాస్ట్యూమ్స్ మెల్వీ జె. నైట్ షిఫ్ట్ స్టూ డియోస్, వైనాట్ స్టూ డియోస్ సమర్పిస్తున్న 'భ్రమయుగం' 2024 ప్రారంభంలో ప్రపంచవ్యాప్తంగా మలయాళం, తమిళం, తెలుగు, కన్నడ, హిందీభాషల్లో ఏక కాలంలో విడుదల కానుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com